నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

TELUGU DAILY

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

Scan QR to hear and read this news in our Netidhatri

Sunday 9-6-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 60 Rs 6.00





- AP got very good leader for future
- In future AP politics revolve around regional parties

# Future Chief Minister of AP Pawankalyan




- The chief of Janasena is now winner of people hearts
- Janasena created tsunami with stormy wind in AP
- Created new record by winning 100% seats contested
- This victory is the result of sixteen years hard work
- Political journey started from 'Prajarajyam'
- In 2014 Janasena formed
- At first he lost two seats where pawan contested
- Without reducing played politics with much more passion
- Pawan vowed, to show what he is!
- Finally he achieved what he want

HYDERBAD,NETIDHATHRI:

The ability of 'where to draw back and where to rise' is one among the top natures of an efficient leader. Silver Screen icon Pawan Kalyan has exhibited such character which made him to prove himself as strong leader among the masses. Not only in cine life but also in politics he has shown his strength and courage along with patience and able to create a place for himself in the hearts of people. Up and downs are very common for every person. Without experiencing the defeat one can't reach the goal of success. The passion created after facing defeat, definitely takes him in right path to attain success. At the same time that particular person also understands how much labour is being required to reach the final step of success. All these experiences are like 'university' like which has shown him the way how to move in the 'hard rocks' those always hinder the progress. Lot of leaders can't digest the defeat in their path. Such leaders can't move forward with strong determination. Whereas in some other leaders such defeats causes to raise determination to get success and reach the goal. Pavankalyan is best example for such leaders. His strong determination along with his vision has made the success to knock his door. As Narendramodi said, Pavan is not a wind but a storm. It is real. Pavankalyan not became as leader on overnight. His political career not began now. It has one decade history. Ten years back he started his career as Youth leader in Prajarajyam. When party failed to get win the seats he felt disappointed. At the same time when his brother Chiranjeevi wanted to merge the party with Congress, he strongly objected. This is the fact that not known to lot of people. Then he decided to move forward with strong desire to beat the success where it lost!

At first he clearly understood the fact that in politics it is not possible to become leader in overnight, so that he carefully planned to move forward with step by step manner, because he knows well that even 3decades experience as Mega Star in film industry, his brother could not get success in politics. He also understood the hardships to face in this political journey. Those who didn't understood the planning of Pavan resort to criticise him. He has his distinctive plan, so that he never cared such deliberations and moved forwards without any hesitation. Sometimes he continued his cine career along with indulging political activities. Like that he moved forward keeping his two legs in two professions. This made opponents to criticise him as time pass leader and even adopted son of Chandrababu. He never bothered such deliberations and moved forwards as per his plan. If you observe in the political career of Pavan there lie some interesting things to be note. Pavan Kalayan really far sighted leader. When United Andhra Pradesh divided into two states, he didn't contest the elections in New Andhra but he extended his support to Telugudesam because he thought if state goes into the hands of Jagan, there will be no bright future for the state. In2014 TDP, BJP and Janasena contested the polls by forming alliance. At that time Pavan didn't get a place in decision making activities. At the same time Central Government didn't extended its support to new state. This attitude made Pavan to get dissatisfaction against the Central Government. He began show his fingers against BJP.

On the issue of special status he openly criticised the BJP government. Central Government announced to provide Rs.2lakh crores under development package. For this also Pavan expressed his dissatisfaction. These criticisms created an impact on TDP politics. As per the strong wish of party cadre and leaders Pavan decided to make his party to contest in 2019 Assembly elections. Three parties entered the fray individually only benefited Jagan with splitting of votes in between them. The request made by Jagan to give him one chance, created positive response from the people who gave their votes and made him to come to power. Pavan lost the two seats where he contested. This defeat made Pavan to move forwards with strong determination. Immediately he began to enter into the masses. At one side being continued in close contact with people and on the other side he wanted to make alliance with TDP. He knows well that without the support of TDP it is not possible to defeat Jagan. In this background two years before the elections he aliened with TDP which agitated YSRCP. Since then he began his direct attack on the rule of Jagan. His slogans and timely speeches attracted those people who didn't like the rule of Jagan. Y.S. Jagan also started to attack on Pavan personal life. Pavan also resorted with strong counter to Jagan. Like this political drama in AP continued till the Assemble elections held. Pavan counter attacks very much attracted his followers. When Jagan sent Chandrababu to jail, Pavan stood in support of TDP and continued his attacks on Jagan. Telugu society also began to think once again on the attitude of the government. The impact of Pavan speeches and attacks on Jagan rule also made the people to realise the facts on actual situation of the state. At that time the tours made with Vaarahi had turned advantage to Pavan.

In 2024 elections Janasena candidates got win all constituencies where they contested. Achieving 100% win in all contested seats will occur really on rarest of rare occasions. This also remain like tsunami that created by Pavan. As part of alliance TDP move forward to offer 25 Assembly seats to Pavan. Then opponents began to criticise that Janasena is nothing but 'Pavala' (one fourth). Finally TDP offered him 24 seats and asked him to give three seats to BJP from the allocated seats to Janasena. Pavan remained silent and gave three seats to BJP from this quota. Astonishing to everybody Pavan created history by wining 21 out of 21 seats contested. Two parliament seats allocated Pawan. Wining these two seats is not a easy task, but Janasena won those two seats. Here one thing we shall keep in mind. Without Pavan it is not possible for TDP to win such a huge majority. During ten years BJP has done nothing to Andra Pradesh. That party also won the seats in which it contested. When Chandrababu tried to make alliance with BJP majority of leaders opposed his move. By that time Pavan already had alliance with BJP. Chandrababu never cared the offer given by Congress to give special status to the state. Pavan also gave no preference to Congress. State people are still in anger against Congress Party. In entire country BJP wave is in full swing. In these circumstances Chandra babu can't look towards Congress. If BJP was facing negative wave in the country, Chandrababu decision might have in different way. Finally three parties aliened each other and contested the elections. Now regional parties in Andhra Pradesh, Tamil Nadu and other states may play key role in National politics. Once again alliance politics come to dominate the Indian political arena.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

ఆదివారం 09-06-2024 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 60 రూ॥ 6.00

## మీడియా రంగంలో ఆయనది ప్రత్యేక శకం

- రామోజీ మృతికి చంద్రబాబు దిగ్భ్రాంతి
- అసామాన్య విజేత అంటూ చంద్రబాబు నివాళి
- బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు
- ఆయన లేరన్న వార్త జీర్ణించుకోలేక పోతున్నా
- తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన జనసేనాని



6 లో




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# రాజకీయం
# పులకరించే నేల తెలంగాణ

## ▸▸ఆధిపత్యపోరంటే మాటల వరకే.. ▸▸ఏపిలో లాగా దాడులు ఉండవు.

▸▸రాజకీయ స్నేహ బంధం తెలంగాణ! ▸▸పలకరింపుల పులకరింతలే తెలంగాణ నిండా.

▸▸తెలంగాణలో ప్రజల ఐక్యత..నేతల సఖ్యత. ▸▸ప్రజాస్వామ్యం ఫరిడమిల్లే రాజకీయాలకు తెలంగాణ వేధిక.

▸▸కక్ష్య సాధింపులకు చోటు లేని బాసట. ▸▸తెలంగాణ ప్రజలు చాలా విజ్ఞులు. ▸▸స్వార్థపూరిత రాజకీయాలను సహించరు.

▸▸తెలంగాణ రాజకీయాలు చాలా బెటర్! ▸▸ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడూ అంతే. ▸▸సహృద్భావ వాతావరణానికి పెట్టింది పేరు.

▸▸గెలిచిన వారు పొంగిపోరు. ▸▸ఓడిన వారు కుంగిపోరు. ▸▸ప్రతిపక్షాలను ఎప్పుడూ చులకన చేయరు.

▸▸ఎదురు పడినప్పుడు ఎంతో ఆప్యాయంగా పలకరించుకుంటారు. ▸▸ఎన్నికల వరకే పార్టీలు.

▸▸ఆ తర్వాత అందరూ స్నేహితులు. ▸▸రాజకీయాలను కుటుంబాల వరకు వెళ్లనీయరు.

▸▸వ్యక్తిగత జీవితాలలోకి తొంగి చూడరు. ▸▸వ్యక్తిగత ప్రతిష్ఠలు దిగజార్చుకోరు.

▸▸ఆదర్శ రాజకీయాలంటే తెలంగాణ. ▸▸అద్భుతమైన నాయకులంటేనే తెలంగాణ.

హైదరాబాద్,నేటిధాత్రి:

రాజకీయాలు ఎటు పోతున్నాయి. సహృద్భావమైన రాజకీయ వాతావరణాన్ని ఎవరు చెడగొడుతున్నారు. ఆదిపత్య రాజకీయాలు ఎక్కడైనా సహజమే. కాని వేధింపుల రాజకీయాలు చేయడం ఏమిటి? దాడుల సంస్కృతి ఎందుకు? ఈ విపరీతమైన ధోరణి ఎందుకు? తెలుగు జాతి మనది. నిండుగ వెలుగు జాతి మనది. అంటూ పాటలు పాడడం వరకేనా? ఐకమత్యమే మహా బలం అన్నది రాజకీయాలకు వర్తించవా? అది ఏపార్టీ అయినా సరే ..విష సంస్కృతి మంచిది కాదు. రాజకీయాలు అన్నవి కేవలం ఎన్నికల వరకు మాత్రమే వుండాలి. గెలుపోటములు రాజకీయాల్లో సహజం. ప్రజలు ఎవరు కోరుకుంటే వారు గెలుస్తారు. గెలిచిన తర్వాత విచ్చలవిడి తనం మంచిది కాదు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇంటి మీద దాడులు చేయమేమిటి? వారి ఆస్దులు ద్వంసం చేయడమేమిటి? నిన్ననే మారిన చంద్రబాబును చూస్తారంటూ ప్రకటించిన రోజే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు చేస్తున్న విశృంకలత్వానికి బాధ్యులు ఎవరు? ఇలాంటి దాడుల్లో జైలు పాలయ్యేది సామాన్య కార్యకర్తలే. కేసులు ఎదుర్కొనేది సామాన్య కార్యకర్తలే. ప్రాణాల మీదకు తెచ్చుకునేది సామాన్య కార్యకర్తలే. నాయకుల మధ్య సఖ్యత వుంటే కార్యకర్తలు కూడా సంయమనంతో వుంటారు. ఒకే ఊరిలో వుంటే ప్రజలు ఒకే తల్లి బిడ్డల్లా వుండాలి. అంతే కాని ఒకే ఊరు ప్రజలు పార్టీలుగా విడిపోయి శత్రువులగా మారితే సమాజం ఏమౌతుంది. మరో వైపు నిన్నటి దాకా జనసేన గెలుపుకోసం పనిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడిని, జనసేన కార్యకర్తలు దాడులు చేయడం ఏమిటి? ఎటుపోతున్నారు. ఇప్పటి వరకు తెలుగుదేశం, వైసిసిల మధ్యే వైరం వుండేది. ఇప్పుడు మూడోపార్టీ జనసేనకు కూడా బలమొచ్చింది. వారికి కూడా దాడుల సంస్కృతి వచ్చింది. జనసేన నాయకుడు పవన్ కల్యాన్ ఎన్నికల ప్రచారంలో పదే పదే వాడే పదాలను ఇప్పుడు కార్యకర్తలు అనుసరిస్తున్నారా? ఒక్కొక్కరి తాట తీస్తా అంటే ఇదేనా.

పూర్తి వార్త 12వ పేజీలో

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటి ధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

# తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు పూడ్చలేనిది

హైదరాబాద్,నేటిధాత్రి:
ఈనాడు అధినేత రామోజీరావు మరణం పట్ల సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తెలుగు పత్రికా, మీడియా రంగానికి రామోజీరావు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనిదని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామోజీరావు మృతిపట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు



కిషన్ రెడ్డి సంతాపం తెలిపారు. మీడియా రంగానికి ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని చెప్పారు. ఆయన మరణం తీవ్ర విషాదానికి గురిచేసిందన్నారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆదివారం 09-06-2024 పేజీలు :12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 60 రూ॥ 6.00



# నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలు

## సమగ్ర విచారణ జరపాలన్న కేటీఆర్

హైదరాబాద్,నేటిధాత్రి:
నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (?4, –1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే 'గ్రేస్ మార్కులు' ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేటీఆర్ కేంద్రం ముందుంచారు. గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం. గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్ధతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. అది సరైన విధానం కాదు. ఈ మొత్తం వ్యవహారంపై హై లైవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ ప్రయోజనాల తాకట్టు

- ఆదిత్యనాథ్ దాస్‌ను వెంటనే తొలగించాలి
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్,నేటిధాత్రి:
తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి నుంచి ఆదిత్యానాథ్ దాస్‌ను తొలగించాలని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదిత్యానాథ్ దాస్ నియామకం తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశిస్తున్నాడు.. శిష్యుడు రేవంత్ పాటిస్తున్నాడని తెలిపారు. ప్రమాణ స్వీకారానికి ముందే తెలంగాణపై చంద్రబాబు పెత్తనం మొదలైందనడానికి ఈ నియామకమే నిదర్శనం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.
రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసిన తెలంగాణకు రుణపడి ఉంటాడా? పదవిని లాగేస్తారన్న భయంతో చంద్రబాబు ఆదేశాల మేరకు నడుచుకుంటాడా? నాడు జలయజ్ఞం ప్రాజెక్టుల నుండి నిన్న పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేసి పనులు ఆపిన వ్యవహారంలో ఆదిత్యాదాస్‌ది కీలకపాత్రని అన్నారు. ఏపీ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యక్తికి తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు పదవి ఎందుకు కట్టబెట్టారో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల వ్యతిరేకిగా ముద్రపడ్డ వ్యక్తిని ఏ ప్రయోజనాల కోసం ఈ పదవిలో కూర్చోబెట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. వ్యక్తిగతంగా ఒక ప్రభుత్వ అధికారిగా ఆయన పట్ల మాకు ఎలాంటి వ్యతిరేకత లేదు. కానీ ఆంధ్రకు కృష్ణా ప్రాజెక్టుల నుండి నీటిని తరలించడంలో ఆయనది కీలకపాత్ర. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి గత పదేళ్లుగా ఆయన ఏపీ తరపున కొట్లాడిన వ్యక్తి ఆయన తెలంగాణకు న్యాయం చేస్తాడా? కేఆర్ఎంబీలో తెలంగాణ వాదనను తొక్కిపెట్టి ప్రాజెక్టుల మీద హక్కులు కోల్పోయేలా చేసిన వ్యక్తిని నియమించడం వెనక కాంగ్రెస్ ఆలోచన ఏంటి..? పోతిరెడ్డిపాడు, దుమ్ముగూడెం, రాయలసీమ ఎత్తిపోతల పథకాలతో తెలంగాణ నీటిని తరలించడంలోనూ ఆదిత్యాదాస్‌దే కీలకపాత్ర.. అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రయోజనాల కోసం కృషిచేస్తాడా? తెలంగాణ ప్రాజెక్టులు, జల వనరుల మీద అపారమైన అనుభవం, అవగాహన ఉన్న ఎందరో జల నిపుణులు ఉన్నారు వారిని పక్కనపెట్టి తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేసిన వ్యక్తిని ఎంచుకోవడం వెనక కారణాలేంటి..? కాంగ్రెస్ పాలనలో పాలమూరు మరోసారి ఎడారి అయ్యేలా ఉంది అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# దివికేగసిన మీడియా దిగ్గజం



- అస్వస్థతలో ఆస్పత్రిలో తుదిశ్వాస
- ఫిలిం సిటీకి భౌతిక కాయం తరలింపు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం
- ఘనంగా నివాళి అర్పించిన ప్రముఖులు

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత

6 లో





- మీడియాను విప్లవాత్మకంగా మార్చిన యోధుడు
- ఆయన మృతి పత్రికా రంగానికి తీరని లోటు
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ
- సంతాపం తెలియచేసిన రాజ్‌నాథ్,ఖర్గే,మమత తదితరులు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
మీడియా దిగ్గజం రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మోదీ రామోజీరావుకు నివాళులు ప్రకటించారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సహకారం జర్నలిజం, సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసిందన్నారు. రామోజీ అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా మీడియా, వినోద ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు, కొత్త ప్రమాణాలు నెలకొల్పారని వెల్లడించారు. ఈ క్రమంలో రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ప్రధాని మోదీ అభివర్ణించారు. దీంతోపాటు ఆయనతో మాట్లాడటం, ఆయన నుంచి ప్రయోజనం పొందే అవకాశాలు లభించడం నా అదృష్టమని మోదీ అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ

6 లో



6 లో

# రామోజీ వ్యక్తి కాదు.. అనంతమైన శక్తి

- స్వయంకృషితో పైకి వచ్చిన మహానుభావుడు
- నివాళి అర్పించిన వెంకయ్య, జస్టిస్ ఎన్‌వి రమణ
- రామోజీకి నివాళి అర్పించి దత్తాత్రేయ తదితరులు





# రామోజీ మృతి పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి

- పత్రికా రంగంలో రామోజీ సేవలు అమోఘం
- నివాళి అర్పించిన మాజీ సీఎం కేసీఆర్
- భౌతిక కాయం వద్ద నివాళి అర్పించిన కేటీఆర్ తదితరులు

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87 మృతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు

6 లో



# రామోజీ రావు పేదల పక్షపాతి

- నివాళి అర్పించిన నారా లోకేశ్
- రామోజీ మృతికి సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి
- రాజమౌళి, కీరవాణి,రాజేంద్రప్రసాద్ తదితరుల నివాళి
- నేడు చిత్ర పరిశ్రమ బందుకు పిలుపు

6 లో

# మృగశిరకార్తె ప్రవేశంతో తొలకరి

## తొలకరిజల్లులతో జీవకోటికి స్వాంతన

వేములవాడ,నేటిధాత్రి:
మృగశిర కార్తె వచ్చిందంటే సకలజనులకు వూరట కలుగుతుంది. అప్పటివరకు గ్రీష్మతాపంతో అల్లాడుతున్న సర్వకోటి జీవాలు తొలకరిజల్లులతో స్వాంతన చెందుతారు. రోహిణికార్తెలో రోళ్లు పగిలే ఎండలు కాస్తాయి. అనంతరం మృగశిర కార్తె వస్తుంది. రుతుపవనాల రాకను మృగశిరకార్తె ఆహ్వానిస్తుంది. చంద్రుడు ఏ నక్షత్రంలో ప్రవేశిస్తే ఆ రాశి ప్రారంభమవుతుంది. జింక తల కలిగివుండటంతో ఈ కార్తెను మృగశిరకార్తెగా వ్యవహరిస్తారు. ఈ కార్తె మనదేశంపై విశేషప్రభావం చూపుతుంది. ఎందుకంటే ఈ రాశిలోనే నైరుతి రుతువపనాలు భారత్‌లోకి ప్రవేశిస్తాయి. అప్పటివరకు నిప్పులు చెలరేగిన భానుడి కిరణాలు నల్లటి మేఘాల ప్రభావంతో చల్లబడుతాయి. దేశానికి జీవధార అయిన వర్షాలతో నేలతల్లి పులకరిస్తుంది. రైతులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు వేసేందుకు సిద్ధమవుతారు. ఏరువాకసాగే కాలం అని కూడా అంటారు.మృగశిర నక్షత్రం దేవగణానికి చెందినది. అధిపతి కుజుడు. రాశి అధిపతులు శుక్రుడు, బుధుడు. ఈ నక్షత్రంలో జన్మించినవారు మంచి అదృష్టం కలిగివుంటారు. సూర్యుడు ఒక్కొక్క నక్షత్రంలో 14 రోజుల పాటు ఉంటాడు. సూర్యుడు ఏ నక్షత్రానికి సమీపంలో ఉంటే ఆ కాలానికి (కార్తె) ఆ నక్షత్రం పేరు పెడుతారు. సౌరమానం ప్రకారం లెక్కించబడటంతో ఈ కార్తెలు ఆంగ్ల గ్రిగోరియన్ క్యాలెండర్ ప్రకారం దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదిల్లో వస్తాయి. పురాణగాథ ప్రకారం మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అను వృతాసురుడు వరప్రభావంచే పశువులను, పంటలను హరించి వేయడం ప్రకృతి భీభత్సాలాను సృష్టించడం, వర్షాలకు అడ్డుపడటం జరుగుతూ ఉండేడిది. ఇతను చనిపోకుండా అనేక వరాలు కలిగి ఉండటంచేత ఇంద్రుడు



సముద్ర హలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపేస్తాడు. ఈ కథ ఆధారంగా ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్టాకు మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండటం వలన తూర్పు ఆకాశంలో ఇంద్ర నక్షత్రం ఉదయించగానే వృతాసుర నక్షత్రం అస్తమిస్తుంటుంది. ఇక్కడ నురుగు అనేది ఋతుపవనాలకు, వర్షాలకు సూచన. ఇంద్ర నక్షత్రమైన జ్యేష్ట ఉదయించినపుడు సూర్యుడు మృగశిరలోకి ప్రవేశించడం వలన మృగశిరకార్తె ప్రవేశిస్తుంది. వర్షాలు పడకుండా అడ్డుపడ్డ మృగాసురుని చంపిన ఇంద్రున్ని వర్షప్రదాతగా, వర్షదేవుడుగా పిలుస్తారు. ఇది కథ. ప్రస్తుతం ఈ కార్తె ప్రవేశానికి ముందు తీవ్రమైన ఎండలతో భూమి అంతా వేడెక్కి మానవ శరీరాలు తాపంతో ఉంటాయి. జూన్ మొదటి వారంలో అంటే సుమారుగా 8తేదీ నుండి ప్రకృతి పరంగా వర్షాలు పడడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాతావరణంలో తీవ్రమైన ఎండల నుండి వర్షాల వలన వాతావరణం చల్లబడడంతో మానవుల శరీరంలో కూడా ప్రకృతి మార్పు ప్రభావం పడుతుంది. శరీరం ప్రకృతి యొక్క మార్పును తట్టుకోవడానికి ఈ రోజు ఇంగువబెల్లం తింటారు. మాంసాహారం తీసుకునే వారు చేపలను తింటారు. శాఖాహరులు మాత్రం ఇంగువను బెల్లంలో కలిపి గుండ్రని గోళిలాగ చేసి దేవుని దగ్గర పెట్టి దండం పెట్టుకుని కుటుంబ సభ్యులందరు అన్ని వయస్సులవారు తప్పక తింటారు. ఈ అయుర్వేద పక్రియ వలన శరీరం బలంగా ఉంచుతూ, రోగనిరోధక శక్తిని ప్రసాదిస్తుంది.



# మీడియా రంగానికి రామోజీ ఎనలేని సేవలు

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జగన్, షర్మిల
- అసాధారణ వ్యక్తి రామోజీరావు
- విద్యావేత్త చుక్కా రామయ్య సంతాపం

6 లో

నేటిధాత్రి
# జిల్లాల అనుబంధం
09-06-2024 ఆదివారం

## కరెంటు ట్రాన్స్ఫార్మర్ వైరు తగిలి పాడి గేద మృతి

**భూపాలపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి రూరల్ మండలం దూదేకులపల్లి గ్రామంలో కరెంటు ట్రాన్స్ఫార్మర్ వైరు తగిలి పాడి గ్రేద మృతి చెందింది వివరాల్లోకి వెళితే కొప్పెర పద్మ భర్త వెంకటయ్య దూదేకులపల్లి గ్రామంలో పాడి గేద మేతకు వెళ్లిన సమయంలో ప్రమాదశాస్త్రి గ్రామంలో ఉన్నటువంటి కరెంటు ట్రాన్స్ఫార్మర్ వైరు తగిలి పాడి గేదె మృతి చెందింది పాడి గేదె విలువ సుమారుగా 40 వేలు రూపాయలు ఉంటుందని గ్రామపంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించడం జరిగింది.



## డ్రైనేజీ, ఇతర స్థానిక సమస్యల నిమిత్తం పర్యటించిన కార్పొరేటర్

**కాప్రా, నేటిధాత్రి :**
కాప్రా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ కృష్ణనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ మరియు ఇతర స్థానిక సమస్యల నిమిత్తం పర్యటించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి మరియు జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ, కాలనీల సమస్యల దృష్ట్యా పూర్తి సహకారం కాలనీవాసులకు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రకృతి సంపద పనులు ప్రారంభం, పేదల కళ్ళలో ఆనందం

- పలిమెల మహాదేవపూర్ గోదావరి,కి ఆనుకొని ఎనిమిది ఇసుక క్వారీలు, ప్రారంభానికి అనుమతులు.
- ఇసుక రవాణాకు మ్యానువల్ డంపింగ్ ప్రారంభం, త్వరలో ఇసుక రవాణాకు సిద్ధం.
- ఇసుక క్వారీ డంపింగ్ పనులు ప్రారంభం, ఇసుక రవాణా కొరకు మాన్యువల్ పద్ధతిలో ఇసుక సిద్ధం.
- కాంట్రాక్టర్‌లు గ్రామస్తులకు ప్రత్యేక ఉపాధి కల్పించాలి, మాన్యువల్ పద్ధతితో ప్రజలకు ఉపాధి.
- క్వారీల నిర్వహణలో సమాచార సాంకేతిక అపుహాలను నమ్మి మోస పోవద్దు, ఉపాధికి కోల్పోయి అనేక ఇబ్బందులు.



ఇసుక క్వారీ వద్ద తమ వంతు కొరకు వేచి ఉన్న గ్రామస్తులు.



లారీలపై తాడ్పాల్ వేస్తూ ఉపాధి పొందుతున్న గ్రామస్తులు

**మహాదేవపూర్- నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ని గోదావరి పరివాహక ప్రాంతానికి ఆనుకొని ఉన్న మహాదేవపూర్ ఉమ్మడి మండలంలో 2016 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి పరివాహక ప్రాంతం నుండి ఇసుక క్వారీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఖజానా ఆదాయం సమకూర్చడం లో సఫలీకృతం కావడం జరిగింది. మరోవైపు ఉమ్మడి మండలంలోని ప్రజలకు సుమారు ఐదు సంవత్సరాల పాటు ఉపాధి కూడా లభించింది. కోవిడ్ అనంతరం 2021 మహాదేవపూర్ నుండి అంబడ్ పల్లి వరకు గోదావరి సరిహద్దుకు కొనసాగిన సుమారు 14 క్వారీలు మూసివేయడం, కాళేశ్వరం పరిధిలోని మరో 8 క్వారీలు మూసి వేసి నామమాత్రంగా క్వారీలు నిర్వహణ కొనసాగడం నేటికీ జరుగుతుంది. ఒకేసారి పెద్ద మొత్తంలో క్వారీల మూసివేత ప్రభుత్వ ఖజానా, పేదా మధ్య తరగతి కుటుంబాలకు ఉపాధి కోల్పోయి ఇబ్బందులకు దారి తీసింది. ఉమ్మడి మండల ప్రజలు ఇసుక క్వారీల ప్రారంభంతో తమకు ఉపాధి కలుగుతుందని వేచి ఉన్న ప్రజలకు, ప్రకృతి సంపద తిరిగి ఆ పేద ప్రజలకు వరంగా మరే సందర్భం రావడం, ఉపాధి పొందే మరో సువర్ణ అవకాశం కలగడంతో, ప్రజల్లో ఆనందానికి అంతు లేకుండా పోయింది. మహాదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల అంబడ్ పల్లి గ్రామ గోదావరి నుండి ఇసుక రవాణాకు గత సంవత్సరం నవంబర్లో ఆరు ఇసుక క్వారీలు ఏర్పాటు చేస్తూ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం 8 నూతన ఇసుక క్వారీల్లో యజమానులు పనులు మొదలు పెట్టారు.

ఉమ్మడి మండల ప్రజల కల సహకారం అయింది. మూడు సంవత్సరాలుగా ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నహొ ప్రజలకు ముక్తేశ్వరుడు కరుణించాడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహదేవ్పూర్ ఉమ్మడి మండలంలో 6 నూతన ఇసుక క్వారీలను ప్రారంభించుటకు టి ఎస్ ఎం డి సి శాఖ అంబడ్ పల్లి గ్రామ గోదావరి సరిహద్దు నుండి మొదలుకొని, పంకెన గ్రామం వరకు, అంబడ్ పల్లి 2 అంబడ్ పల్లి 3, అంబడ్ పల్లి 4, పంకెన1,పంకెన2, పెద్దంపేట 1, మహాదేవపూర్ మండలంలోని కుదురుపల్లి రెండు ఇసుక క్వారీలను ప్రారంభించుటకు యజమాన్యులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. టెండర్ దక్కించుకొని అగ్రిమెంట్ పూర్తి చేసుకున్న యజమానులు, ఇసుక రవాణాకు పనులను ప్రారంభం చేసుకునే క్రమంలో పడ్డారు. ఒక లక్ష మ్యాట్రిక్ టన్నులతో పాటు నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు అలాగే లక్ష అరవై వేల క్యూబిక్ మీటర్ల ఇసుకను రవణ కొరకు శాఖ ఆరు క్వారీలకు, అనుమతులు ఇవ్వడంతో పాటు, మాన్యువల్ పద్ధతిలో ఇసుక రవాణా మరియు డంపింగ్, ట్రాక్టర్లలో స్థానిక ప్రజల నుండి ఇసుకను లోడ్ చేయడం, నిబంధనలతో ఆరు ఇసుక క్వారీలను ప్రారంభానికి అనుమతులు, జారీ చేయడం తో పనులు కొనసాగించడం జరుగుతుంది. మిగితా క్వారీల ప్రారంభం కొరకు ఎదురు చూస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రవాణా విషయంలో ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా ఇసుక రవాణాలో అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టింది. ఇసుక క్వారీలు నిర్వహించే ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కలిగేలా ప్రభుత్వం మరియు టిఎస్ఎండిసి, శాఖ ప్రత్యేక నిబంధనలతో క్వారీలు నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చింది. మాన్యువల్ డంపింగ్ లోడింగ్, లోడింగ్ చేసే క్రమంలో మిషనరీ లాంటి వాటిని నిషేధిస్తూ, గ్రామీణ ప్రజలతో లోడింగ్ చేసి, ట్రాక్టర్ల ద్వారా గోదావరి నుండి ఇసుక తీసుకువచ్చి డంపింగ్ చేసే విధానాన్ని అవలు పరచాలని ఆదేశించింది. టి ఎస్ ఎన్ డి సి అలాగే ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ డంపింగ్ పద్ధతిని అనుసరిస్తూ ఇసుక క్వారీ యజమానులు ఆయా గ్రామస్తులతో ఇసుక డంపింగ్ పనులు చేపట్టే క్రమంలో పడ్డారు. ప్రస్తుతం మహాదేవపూర్ మరియు పలిమెల గోదావరి ప్రాంతాల్లో నిర్వహించ పడుతున్న ఇసుక క్వారీలకు సంబంధించి, గ్రామాల ప్రజలు ఉపాధి కోల్పోకుండా ప్రజలు ఇసుక డంపింగ్ వ్యవహారంలో కూలి విషయాలతో పాటు ఇతర రవాణా సౌకర్యాలకు సంబంధించి గ్రామస్తులు క్వారీల యజమానులతో పాక్షికంగా వ్యవహరిస్తూ, క్వారీల నిర్వహణ సాఫీల జరిగేలా ప్రజలు మరియు యజమాన్యులు కలిసి సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.

వాహనాల అలజడి ప్రజల కండ్లల్లో ఆనందం ఎటు చూసినా ఏదో ఒక పనిలో నిమగ్నమైన ఉమ్మడి మండలంలో మళ్ళీ ఆకల తిరిగి ప్రారంభం కాబోతుంది. టీఎస్ ఎండిసీ, శాఖ గత సంవత్సరం నవంబర్లో మెడిగడ్డ ప్రాజెక్ట్ గోదావరి వద్ద ఆరు నూతన ఇసుక క్వారీలను మంజూరు చేస్తూ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలుతో పనులు సాగించలేదు, రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఇసుక క్వారీల రవాణా అవకతవకల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ప్రభుత్వం మాన్యువల్ పద్ధతిని అడరాంగ్ నూతన 6 క్వారీల నిర్వహణకు అగ్రిమెంట్ చేస్తూ టిఎస్ఎండిసి శాఖ ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చింది. అంబడ్ పల్లి,2,3,4, లింకల గడ్డ 1,పంకేన,1,2 పేర్లతో ఆరు ఇసుక క్వారీలు 160 మ్యాట్రిక్ టన్ లక్ష క్యూబిక్ మీటర్లు నాలుగు క్వారీలకు కేటాయిస్తూ మరో రెండు క్వారీలకు నాలుగు లక్షల మెట్రిక్ టన్ ఆరు లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తోడుటకు అనుమతులు ఇవ్వడం జరిగింది. ప్రక్రియ పూర్తి చేసుకున్న అనంతరం ఇసుక డంపింగ్ మాన్యువల్ పద్ధతిలో ప్రారంభించి ఇసుక రవాణా కొరకు సిద్ధం చేసుకోవడంలో నిమగ్నం కావడం జరిగింది.

ఉమ్మడి మండలంలో ఇసుక రవాణా నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలు మెన్యువల్ పద్ధతిలో ఇసుక డంపింగ్ పనులు చేపట్టడం, తో గ్రామస్తులు ఉపాధి కలగడం ఆనందంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఆరు ఇసుక క్వారీల్లో గత పది రోజుల నుండి పెద్దంపేట ఇసుక క్వారీ 160 మ్యాట్రిక్ టన్ లక్ష క్యూబిక్ మీటర్ల అనుమతి గల క్వారీ స్థానికులకు ఉపాధి కల్పిస్తూ గోదావరి నుండి టాక్టర్ నుండి మాన్యువల్, పద్ధతి ద్వారా గ్రామస్తులతో ఇసుకను నింపి రవాణా కొరకు స్టోర్ చేయడం మొదలుపెట్టింది. మాన్యువల్ పద్ధతిలో ఇసుక లోడింగ్ విషయంలో గ్రామానికి చెందిన అనేకమంది ఉపాధి పొందడంతోపాటు వారికి గిట్టుబాటు ధర కూలి అందడంతో గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేయక తప్పడం లేదు. పెద్దంపేట ఇసుక క్వారీ మరి కొద్ది రోజులపాటు మాన్యువల్ పద్ధతితో ఇసుకను స్టోర్ చేసి రవాణా చేయుటకు సిద్ధంగా ఉంది. అలాగే ఇతర ఐదు క్వారీలు కూడా ఇసుక స్టోర్ కొరకు భూముల లీజు వ్యవహారంతో పాటు గ్రామస్తులతో కూలి విషయంలో చర్చలు అలాగే ట్రాక్టర్ లోడింగ్ వ్యవహారంపై గిట్టుబాటు ధర తోపాటు రహదారి కొరకు భూముల లీజు లాంటిహొ ఒప్పందాల కొరకు చర్చలు సాగిస్తున్నారు.హొ మరికొద్ది రోజుల్లో మిగతా ఇసుక క్వారీలు ప్రారంభం కానున్నాయి.

ఆరు ఇసుక క్వారీల కు సంబంధించి కాంట్రాక్టర్ లు క్వారీల ఇసుక డంపింగ్ మాన్యువల్ పద్ధతి ద్వారా పనులు ప్రారంభించారు. మిగితా ఇసుక క్వారీలు ప్రారంభానికి నోచుకోలేదు. మాన్యువల్ పద్ధతిలో ఇసుక లోడింగ్ వ్యవహారంలో గ్రామస్తులు కూలి గిట్టుబాటు కుదరక పోవడం, భూముల లీజు విషయాలు, స్థానిక ట్రాక్టర్ ల ద్వారా గోదావరి నుండి ఇసుక రవాణా చేసి స్టోర్ చేసే వ్యవహారం, ధర నిర్ణయంపై సుముఖత లేకపోవడం ప్రారంభం కావడం లేదు . యజమానులు ప్రాంత ప్రజలకు ఉపాధి విషయంలో కాస్త సహనాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్టర్ లు ప్రజల తో పాటు ప్రభుత్వా ఆదాయం అనే విషయం , ప్రత్యేకంగా కాంట్రాక్టర్ లు స్థానిక ప్రజలు కూడా గుర్తించాల్సిన అవసరం ఉంది. మ్యానువల్ పద్ధతితో ఒక ఇసుక క్వారీలో సుమారు ప్రతిరోజు 200 ఒక ట్రాక్టర్‌లు సుమారు 30 ట్రిప్పులు ఒక్కొక్క ట్రాక్టర్ కు 20 నుంచి 40 కూలీలతో మాన్యువల్ పద్ధతి ద్వారా ఇసుక రవాణాకు అవసరం పడుతుంది. 6 ఇసుక క్వారీలకు సుమారు 1200 ట్రాక్టర్లు అలాగే సుమారు మూడు వందల నుండి 450 వరకు ప్రతిరోజు గ్రామస్తులకు ఉపాధి లభిస్తుంది. ట్రాక్టర్ మరియు కూలీల ధర విషయానికొస్తే ఒక ట్రాక్టర్ 30 ట్రిప్పులకు ట్రిప్పుకు 200 నుండి 350 రూపాయల వరకు యాజమాన్యం అందిస్తే ఒకరోజు 6000 నుండి 9000 వరకు ట్రాక్టర్ ధర, కూలి విషయానికొస్తే 150 రూపాయల నుండి 250 రూపాయల వరకు సుమారు 30 ట్రిప్పుల ఒక్క కూలికి 1500 నుండి 2500 రూపాయల వరకు లభిస్తుంది. గ్రామస్తులు, కాంట్రాక్టర్లు ఏకతాటిపై వచ్చి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయాన్ని సంపూర్ణంగా అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

ఇసుక రవాణా విషయంలో కాంట్రాక్టర్ మరియు గ్రామస్తులు, టీఎస్ఎండిసి అధికారులు క్వారీల నిర్వహణపై, సాంకేతిక సమాచార మాధ్యమంలో అపూహాలు నమ్మి. పేద ప్రజలకు ఉపాధికి దూరం చేసే లా వ్యవహా రించకూడదు. కాంట్రాక్టర్లు అపూహాలు నమ్మి ఇబ్బందులకు గురి కావడం అంతకు లేదు, గతంలో అపూహాలకు భరించ లేక, కాంట్రాక్టర్లు క్వారీలను వదిలి పెట్టడం జరిగింది. ప్రజలు ఉపాధిని కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి సత్యమ్మ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నారు. పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ముగించుకొని ఇంటికి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా సత్యమ్మ కుటుంబసభ్యులను వెలిచాల గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకె శంకర్. ఈకార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు వీర్ల సంజీవరావు, మాజీ సర్పంచ్ రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్స్ పాఠశాలపైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ఐక్య విద్యార్థి సంగం నాయకులు

**మంచిర్యాల, నేటిదాత్రి:**
మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గల నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్మార్ట్ కిడ్స్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ,కమర్షియల్ బిల్డింగ్ లో విద్య బోధన ,ఆటస్థలం లేదు,సెట్బ్యాక్ లేదు,ఫైర్ సేఫ్టీ లేకుండా వారికి ఇష్టం వచ్చినట్లు గా పాఠశాలను నడిపిస్తున్నారు అని అన్నారు. ఇలాంటి పాఠశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారిని కోరడం జరిగింది. లేనియెడల ఐక్య విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి, జుమ్మిడి గోపాల్ నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్కే సల్మాన్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ,పురెల్ల నితీష్ కుమార్ నేషనల్ లిస్టు స్టూడెంట్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## జగ్గయ్యపల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం



**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట రైతులకు,వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్,డీజిల్ అందించడంలో సొసైటీలు ఉపయోగపడతాయని హుజురాబాద్ ఎంఎల్ఏ కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామములో నూతనంగా పెట్రోల్ బంక్ ను ఆయన ప్రారంభించారు. పెట్రోల్ బంక్ తో పాటు ఏటీఎం,ఆయిల్ చేంజ్ 24 గంటల పాటు అందుబాటులోకి తీసుకువచ్చామని,రైతులు వాహనదారుల దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ 2108 లో డీజిల్ బంక్ గా ఏర్పడ్డ ఈ బంక్ అనధికాలంలోనే నాణ్యమైన డీజిల్ అందించి ప్రజల మన్ననలను పొందిందని,రైతుల,వాహనదారులు, ఈ ప్రాంత ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు పెట్రోల్ బంక్ ను కూడా ప్రారంభించుకున్నామని,దీనికి సంఘం సభ్యులు,ప్రజలు సహకరించారని అన్నారు. సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజల సహకారం మరువలేనిదని అందరి సహకారంతో ప్రారంభమైన ఈ బంక్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు,సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్,వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,సొసైటీ సీఈఓ రవి,డైరెక్టర్లు, మాజీ సర్పంచులు,సొసైటీ మాజీ సీఈవో ప్రకాష్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్,వరంగల్ కోపరేటివ్ మోటివేటర్ పొనగంటి రాజయ్య,నాయకులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పట్ల కాంగ్రెస్ ఘన నివాళులు

**భద్రాచలం, నేటిధాత్రి :**
ఈనాడు రామోజీరావు మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. భద్రాచలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం రామోజీ చిత్రపటానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ పత్రికా రంగానికి రామోజీ రావు చేసిన సేవలను కొనియాడారు. జర్నలిజానికి ఆయన దిక్సూచి లాంటివారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరావు,బంధం శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, మణి రాంప్రసాద్, కాపుల శ్రీను, బసవరాజు, మహిళా కాంగ్రెస్ నాయకులు సరిత,హసీనా, వసీమ, మౌనిక, జయ సేవాదళ్ అశోక్, శీలం రామ్మోహన్ రెడ్డి, ఐఎన్టీయూసీ సింగ్ నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జులై 7న జరిగే ఛలో వరంగల్ ఆత్మగౌరవ కవాత్‌ను జయప్రదం చేయండి

### స్థానిక అశోక్ నగర్ కాలనీ నందు మహాజన మహిళ సమైఖ్య



**భద్రాచలం, నేటిధాత్రి :**
(ఎంఎంఎస్ )ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్.కె సల్మా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహాజన మహిళా సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత పాల్గొని మాట్లాడుతూ... జూలై 7న వరంగల్ పట్టణంలో జరిగే ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మగౌర కవాతు ను జయప్రదం చేయాలని మహాజన నేత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుని జయప్రదం చేసేందుకు మహాజన మహిళా లోకం సనాదం కావాలని, వరంగల్లో జరిగే ఆత్మగౌర కవాతుకు మహాజనులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాజన మహిళ సమైఖ్య (ఎంఎంఎస్) నూతన నిర్మాణం నూతన కమిటీల నిర్మాణం చేసేందుకు చైతన్యమైన మహిళా యువ నాయకత్వం సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు ప్రజా పోరాటానికై ఐక్యం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహాజన మహిళ సమైఖ్య (ఎంఎంఎస్) జిల్లా అధికార ప్రతినిధి తెల్లంసమ్మక్క జిల్లా ఉపాధ్యక్షురాలు కంచర్ల కుమారి, కొప్పుల నాగమణి , రహిమ, నిర్మలమ్మ, బుర్ర నాగలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు పటిష్ట భద్రత ఏర్పాట్లు



**జైపూర్, నేటిధాత్రి:**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు సీపీ ఎం. శ్రీనివాస్ తెలిపారు. బయోమెట్రిక్ సిస్టంతో పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగనున్నాయని, పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ అనుమతి లేదన్నారు. ఉదయం 10 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదని స్పష్టం చేశారు.

## రామోజీ రావు లేని లోటు తీరనిది : టీడీపీ



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం ఈనాడు మీడియా సంస్థల చైర్మన్ రామోజీ రావు లేని లోటు తీరనిది అని మహబూబాబాద్ పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎస్కె అజీమ్ అన్నారు. రామోజీరావు మృతికి టిడిపి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా టిడిపి నేత ఎస్.కె అజీమ్ మాట్లాడుతూ... మీడియా రంగంలో రామోజీరావు సేవలు మరువలేనివి అన్నారు. నిబద్ధతతో కూడిన పత్రికా విలువలను ఆయన తీసుకొచ్చారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పత్రికల పాత్రను పెంచేందుకు రామోజీరావు చూపిన చొరవ ఆదర్శం అన్నారు. జర్నలిజానికే ఆయన వన్నెతెచ్చారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాసన్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజా రామ్, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాసరావు, కోనేరు రాము తదితరులు పాల్గొన్నారు..

## మృగశిర కార్తె ప్రారంభం వ్యవసాయ పనులు మొదలుపెట్టిన రైతులు

**జైపూర్, నేటిధాత్రి:**
నేటి నుంచి మృగశిర కార్తె ప్రారంభం కానుంది. ఆశ్విని నక్షత్రం మొదలుకుని రేవతి నక్షత్రం వరకు మనకున్న 27 నక్షత్రాల్లో సూర్యుడి ప్రవేశం ఆధారంగా కార్తెలు నిర్ణయించడం జరుగుతుంది. భారతీయ సనాతన జ్యోతిష్య సాంప్రదాయం ప్రకారం ఒక్కొక్క కార్తెలో ఒక్కో విధంగా ప్రకృతిలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ క్రమంలో సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించిన నాటినుంచి హిమాలయ పర్వతాల నుండి నైరుతి రుతుపనాలు వీస్తుంటాయి. వీటి వలన వాతావరణం ఒక్కసారిగా చల్లబడటం, ప్రకృతిలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. అలాగే ప్రస్తుతం భానుడి వేడి నుండి ఉపశమనం లభించి వాతావరణం చల్లగా మారి తరచు వర్షాలు కురుస్తున్న తరుణంలో రైతులు పంట సాగు కోసం పొలాలను సిద్ధం చేసుకోవడం, దుక్కి దున్నడం, సేంద్రియ ఎరువులు చల్లడం తదితర పనులు మొదలు పెట్టడం జరుగుతుంది. మృగశిర కార్తెలో ప్రకృతి పురుడు పోసుకున్నట్లుగా లేత చిగురులతో, అందమైన పూలతో, పండ్లతో వృక్షాలన్నీ పచ్చగా కళకళలాడుతూ ఉంటాయి.



# మీడియా దిగ్గజం రామోజీ కన్నుమూత

హైదరాబాద్,నేటిధాత్రి:
తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించిన అక్షరం రాలిపోయింది. అనంతలోకాలకు ఎగిపోయింది. మహోన్నత పత్రికా సామ్రాజ్యాన్ని ప్రజలకు అందించిన రామోజీరావు అనంతలోకాలు వెళ్లిపోయారు. శనివారం తెల్లావారు జామున రామోజీరావు అస్తమయం చెందారు.

శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయనను నానక్‌రామ్‌గూడలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తరలించారు. 1936, నవంబర్ 16న ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. చిననాటినుంచే విలక్షణ, సృజనాత్మకత కలిగిన ఆయన.. ఈనాడు దినపత్రికను ప్రారంభించి సంచలనం సృష్టించారు. 1974, ఆగస్టు 10న విశాఖపట్టణంలో ఈనాడును ప్రారంభించారు. అనంతరం సితార సినీ పత్రిక, ఈటీవీ చానళ్లను కూడా తీసుకొచ్చి మీడియా మహా సామ్రాజ్యాన్ని నిర్మించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫిల్మ్ సిటీని నిర్మించారు. సినిమా మొత్తాన్ని అక్కడే షూటింగ్ చేసుకునేలా సకల వసతులు కల్పించారు. ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖుల సంతాపం వ్యక్తం చెబుతున్నారు. రామోజీ రావు మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయత, తెలుగు పారిశ్రామిక రంగానికి విలువలు జోడించారని గుర్తుచేశారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సీడబ్ల్యూసీ సమావేశంలో కోసం రేవంత్ ఢిల్లీ వెళ్లిన సంగతి తెలిసిందే. అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించాలని రంగారెడ్డి కలెక్టర్, సైబరాబాద్ కమిషనర్‌కు సీఎస్ ఆదేశాలు జారీచేశారు. ఇదిలావుంటే ఫిలిం సిటీకి తరలివచ్చిన ప్రముఖ నేతలు రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

## రామోజీ మహత్తర దార్శనికుడు

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
మీడియా దిగ్గజం రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మోదీ రామోజీరావుకు నివాళులు ప్రకటించారు. భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన సహకారం జర్నలిజం, సినిమా ప్రపంచంలో చెరగని ముద్ర వేసిందన్నారు. రామోజీ అవిశ్రాంత ప్రయత్నాల కారణంగా మీడియా, వినోద ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు, కొత్త ప్రమాణాలు నెలకొల్పారని వెల్లడించారు. ఈ క్రమంలో రామోజీరావు మృతికి సంతాపం తెలుపుతూ భారతీయ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడని ప్రధాని మోదీ అభివర్ణించారు. దీంతోపాటు ఆయనతో మాట్లాడటం, ఆయన నుంచి ప్రయోజనం పొందే అవకాశాలు లభించడం నా అదృష్టమని మోదీ అన్నారు. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అసంఖ్యాక అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చెప్పారు. ఆయన మృతి దిగ్భ్రాంతికి గురిచేసినట్లు తెలిపారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మరణం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సంతాపం ప్రకటించారు. రామోజీరావు మృతితో దేశం ఓ మీడియా దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు. 'రామోజీ మరణంతో మీడియా, వినోద రంగం ఓ టైటాన్‌ను కోల్పోయింది. రామోజీరావు ఓ వినూత్న వ్యాపారవేత్త. ఈనాడు వార్తా పత్రిక, ఈటీవీ న్యూస్ నెట్‌వర్క్, రామోజీ ఫిల్మ్ సిటీ సహా అనేక సంస్థలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారు. తన దూరదృష్టితో ఎన్నో విజయాలు సాధించి సమాజంలో చెరగని ముద్రవేశారు. మీడియా, సినీ పరిశ్రమలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. పద్మవిభూషణ్ అందుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు నా ప్రగాఢ సానుభూతి' అని రాష్ట్రపతి ముర్ము తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రామోజీరావు మృతి పట్ల భాజపా, కాంగ్రెస్ అగ్రనేతలు రాజ్‌నాథ్‌సింగ్, మల్లికార్జున ఖర్గే సంతాపం ప్రకటించారు. రామోజీరావు మరణం మీడియా, సినీ రంగానికి తీరని లోటని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. మీడియా, చలనచిత్రాల రంగాల్లో ఆయన తనదైన ముద్ర వేశారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పాత్రికేయ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొనియాడారు. సినీ నిర్మాతగా, మీడియా సంస్థల అధినేతగా, విద్యావేత్తగా రామోజీరావు అనేక సేవలు అందించారని, ఆయన మరణం విచారకరమన్నారు. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దూరదృష్టి గల వ్యక్తి రామోజీరావు అని అన్నారు. సినిమా, పాత్రికేయ రంగానికి విశేష కృషి చేశారని, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఖర్గే ప్రకటించారు. ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుమృతి పట్ల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'ఈనాడు గ్రూప్, ఈటీవీ నెట్‌వర్క్, ఫిల్మ్ సిటీ వ్యవస్థాపకులు రామోజీరావు మరణవార్త దిగ్భ్రం÷–రతికి గురిచేసింది. కమ్యూనికేషన్ ప్రపంచానికి ప్రత్యేకంగా తెలుగు మీడియాకు ఆయన దార్శనికుడు. ఆయన గురించి నాకు బాగా తెలుసు. మంచి పరిచయం ఉంది. ఓసారి ఫిల్మ్‌సిటీకి నన్ను ఆహ్వానించారు. ఫిల్మ్‌సిటీ సందర్శన మధురానుభూతి నాకు ఇంకా గుర్తుంది. ఆ జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన కుటుంబ సభ్యులు, శ్రేయోభులాషులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అని దీదీ పోస్ట్ పెట్టారు.

# దివికేగసిన మీడియా దిగ్గజం



## రామోజీ వ్యక్తి కాదు..అనంతమైన శక్తి

హైదరాబాద్,నేటిధాత్రి:
మీడియా దిగ్గజం రామోజీరావు మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేసారు. రామోజీ ఫలిం సిటీకి చేరుకుని భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. అఖండమైన తెలుగు జ్యోతి ఆరిపోయిందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆయన రామోజీ ఫిలిం సిటీకి వెళ్లి రామోజీ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. రామోజీ రావు వ్యక్తి కాదని, శక్తివంతమైన వ్యవస్థ అని పేర్కొన్నారు. జీవితంలో స్వయంకృషితో కష్టపడి అనేక రంగాల్లో విజయం సాధించి మనకు దూరమయ్యారని తెలిపారు. ఓ ధృవతారగా వెలుగుతూ ఉంటారని... ఆయన చేతలు, రాతలు, చేపట్టిన కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని భావిస్తున్నానని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. పత్రిక పెట్టిన నాటి నుంచి వారితో ఎంతో సన్నిహితంగా ఉండేవాడినని.. ఆయనతో వివిధ సందర్భాల్లో చర్చించటం వల్ల పరిపక్వత చెందానని తాను భావిస్తానని వెంకయ్య నాయుడు తెలిపారు. వారు పోరాట యోధులని.. జీవితంలో మరింత కాలం పోరాడతారని భావించానన్నారు. విజయం సాధించినప్పటికీ, ఇంత త్వరగా వారు పోరాటాన్ని ముగిస్తారని అనుకోలేదన్నారు. తన కుటుంబ సభ్యులను అభిమానించే వారని పేర్కొన్నారు. మా కుటుంబం తరుపున రామోజీరావు స్మృతికి నివాళులు అర్పిస్తున్నానన్నారు. వారి కుటుంబ సభ్యులందరికీ తన తరుపున, తన కుటుంబ సభ్యుల తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని రామోజీ తెలిపారు. ఈనాడు, ఉషాకిరణ్ సంస్థల అధిపతి రామోజీరావు అస్తమయం పట్ల భారత ప్రధాన మాజీ న్యాయమూర్తి , జస్టిస్ ఎన్వీ రమణ దిగ్భ్రం÷–రతి వ్యక్తం చేశారు. రామోజీరావు ప్రజాస్వామ్య పరి రక్షణ కోసం, ప్రజల కోసం అలుపెరుగని యోధుడిలా పనిచేసిన పోరాట యోధుడని కొనియాడారు.నేడు ప్రజాస్వామ్య విజయాన్ని చూసి, ఆనందించి, స్వర్గస్తులయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ప్రజా జీవితంలో రామోజీ వ్యవస్థలు భాగస్వామ్యమయ్యాయని వెల్లడించారు. ఆయన మరణం విచారకరమని అన్నారు. ఈనాడు గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు మరణం పట్ల భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తీవ్ర సంతాపం తెలిపారు. ÷ామోజీరావు మృతి పట్ల హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ సంతాపం వ్యక్తం చేశారు. పాత్రికేయ రంగంలో రామోజీరావు చెరగని ముద్ర వేశారని దత్తాత్రేయ అన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటానికి విశేష కృషి చేశారని, ఆ రంగంలో నూతన ఒరవడి సృష్టించారని కొనియాడారు. తెలుగు భాషకు ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రామోజీ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. రామోజీరావు మరణం తీవ్ర విషాదానికి గురిచేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. మీడియా రంగానికి రామోజీరావు చేసిన సేవలు అమూల్యమని కొనియాడారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## మీడియా రంగానికి రామోజీ ఎనలేని సేవలు

అమరావతి,నేటిధాత్రి:
రామోజీ రావు మృతి వార్త తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఆపధర్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారు. తెలుగు మీడియా రంగానికి రామోజీ రావు ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ప్రకటించారు. రామోజీ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రామోజీరావు మృతిపై ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంతాపం వ్యక్తం చేశారు. 'అక్షర యోధులు, వివిధ రంగాలలో అద్భుతమైన విజయాలు సాధించారు. భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచి విశిష్టమైన వ్యక్తిగా నిలిచారు. రామోజీ రావు మరణం అత్యంత విషాదకరం. రామోజీరావు కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి అని' వైఎస్ షర్మిల సంతాపం తెలిపారు.మరోవైపు రామోజీరావు అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. సినీ పరిశ్రమ బాగుకోసం రామోజీ రావు తపించారు. రామోజీ మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు. రామోజీ మృతికి గౌరవసూచకంగా ఆదివారం తెలుగు చిత్ర పరిశ్రమ బంద్‌కు చలనచిత్ర నిర్మాతల మండలి పిలుపునిచ్చింది.

ఈనాడు సంస్థల గ్రూపు చైర్మన్ రామోజీ రావు మృతిపట్ల విద్యావేత్త చుక్కా రామయ్య సంతాపం ప్రకటించారు. అసాధారణ వ్యక్తి రామోజీరావు అని పేర్కొన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అస్తమయం తెలుగువారికి అశనిపాతం. దాదాపు ఆరు శతాబ్దాలకు పైగా తెలుగువారి జీవితాలతో పెనవేసుకుపోయిన ఆయన విశిష్ఠ వ్యక్తిత్వ పోరాట స్ఫూర్తికి నిదర్శనం అని పేర్కొన్నారు.పత్రిక, వ్యాపార, సినిమా, టీవీ, డిజిటల్ రంగాల్లో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. రామోజీ రావు అస్తమయం తెలుగు ప్రజలకు తీరని లోటు. అసాధారణ వ్యక్తి రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని చుక్కా రామయ్య పేర్కొన్నారు. రామోజీ రావు మృతిపట్ల ఎఫ్‌డీసీ మాజీ ఛైర్మన్ అనిల్ కూర్మాచలం సంతాపం ప్రకటించారు. రామోజీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పత్రిక, టీవీ, సినిమా రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు తెలుగు జాతికి గర్వంగా నిలుస్తాయని అనిల్ పేర్కొన్నారు. నిర్మాతగా టాలీవుడ్‌లో ఎన్నో మరపురాని సినిమాలను నిర్మించారని గుర్తు చేశారు. తెలుగు, బెంగాలీ, హిందీ, కన్నడ, తమిళ భాషల్లో పలు సూపర్ హిట్ సినిమాలను నిర్మించారు. రామోజీరావు భారతీయ చలనచిత్ర రంగాన్ని నూతన శిఖరాలకు చేర్చారని కొనియాడారు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా వివిధ భాషల్లో 87 సినిమాలు నిర్మించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ సిటీ నిర్మించి, ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్ ద్వారా ఎంతోమంది నటులు పరిచయమై ఎంతోమంది నటులు, అగ్రశ్రేణి తారలుగా ఎదిగారని అనిల్ పేర్కొన్నారు.

## రామోజీ మృతి పట్ల కేసీఆర్ దిగ్భ్రాంతి

హైదరాబాద్,నేటిధాత్రి:
ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87 మృతి పట్ల తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేత, మాజీ ఆర్థిక మంత్రి హరీశ్ రావు కూడా రామోజీ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని హరీశ్ రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ కూడా రామోజీ మృతి పట్ల సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. రామోజీ గారి మరణం గురించి తెలుసుకుని చాలా బాధపడ్డానని ఆయన నిజమైన దార్శనికుడని అభివర్ణించారు. ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఎన్నో అసమానతలు ఉన్నప్పటికీ గొప్ప విజయాన్ని ఎలా సాధించవచ్చో ఆయన జీవితం, ప్రయాణం చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ క్రమంలో తెలుగు మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. గత దశాబ్దంలో నేను చాలాసార్లు సంభాషించే అవకాశాన్ని పొందానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో రామోజీ రావు పార్థివదేహానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



కేటీఆర్ మాట్లాడుతూ.. తెలుగు పత్రికా రంగంతో పాటు తెలుగు ప్రసార మాధ్యమాల్లో ఒక విప్లవాత్మకమైన మార్పుకు రామోజీ రావు బీజం వేశారు. ఈనాడు పత్రిక స్థాపించిన తర్వాత, ఈటీవీ ద్వారా ఎల్రక్టానిక్ మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ప్రొఫెషనిలజంతో, విలువలతో కూడిన జర్నలిజానికి రామోజీ రావు గుర్తుగా నిలిచిపోతారు. తెలుగు భాషాభివృద్ధి కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. దేశం, రాష్ట్రం బాగుండాలని కోరుకునేవారు. తెలుగు ప్రజలు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాల గురించి గొప్పగా మాట్లాడేవారు. ఎన్నో సందర్భాల్లో ఇదే ఫిలిం సిటీలో వారిని కలుసుకునే అవకాశం తనకు లభించింది. మొబైల్ ఎన్‌సైక్లోపీడియా లాగా అన్ని విషయాలు చెప్పేవారు. రామోజీ మృతి తెలుగు పత్రికా రంగానికే కాకుండా ప్రపంచంలోని తెలుగు వారంరదికీ తీరని లోటు అని పేర్కొన్నారు. యూనివర్సల్ స్టూడియో స్థాయిలో రామోజీ ఫిలిం సిటీని నిర్మించాలన్న విజన్ రామోజీ రావుకే ఉండే. ఆయన ఆలోచనలు, జ్ఞాపకాలు తప్పకుండా భవిష్యత్‌లో అందరికీ స్ఫూర్తిని ఇస్తాయి. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. ఎప్పటికీ తెలుగు జాతి ఆయనను గుర్తు పెట్టుకుంటుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈనాడు దినపత్రిక వ్యవస్థాపకులు రామోజీ రావు మృతి చాలా బాధాకరం అని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇదీ సంగతి, నమ్మలేని నిజాలు, ఇది కథ కాదు, ఫాంటమ్ లాంటి విలక్షణీయ ఫీచర్స్‌తో ఈనాడు పత్రికను రామోజీ రావు నడిపిన తీరు అమోఘం. పత్రికలను చదివే అలవాటు ఈనాడు నుండే వచ్చింది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

## రామోజీ రావు పేదల పక్షపాతి

-నివాళి అర్పించిన నారా లోకేశ్

-రామోజీ మృతికి సినీ ప్రముఖుల దిగ్భ్రాంతి

హైదరాబాద్,నేటిధాత్రి:
మీడియా దిగ్గజం, ప్రముఖ పారిశ్రామిక వేత్త రామోజీ రావు మృతిపై పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. 'రామోజీ రావు పేదల పక్షపాతి అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అభిప్రాయ పడ్డారు. 'అలు పెరుగని అక్షర యోధుడు. జనహితమే తన అభిమతంగా అనుకున్నారు. జీవితాంతం నిబద్ధతతో పనిచేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు స్ఫూర్తితో పనిచేశారు అని' నారా లోకేశ్ అభిప్రాయ పడ్డారు. ÷ామోజీ రావు మృతిపై హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. 'తెలుగు పత్రికా రంగంలో రామోజీరావు మకుటం లేని మహారాజు. పత్రికా రంగంలో కొత్త ఒరవడి సృష్టించారు. భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారు. చిత్రసీమలో అదేవిధంగా వెలిగిచారు. తెలుగు నేలపై అతిపెద్ద స్టూడియో రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మించారు. తన తండ్రి ఎన్టీఆర్‌తో రామోజీరావుకు ప్రత్యేక అనుబంధం ఉండేది. రామోజీ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి. ఆయన ఆత్మకు శాంతి కలుగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని' నందమూరి బాలకృష్ణ అభిప్రాయ పడ్డారు. ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు కన్నుమూసిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్ సిటీకి తరలించారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు అక్కడికి తరలివెళ్లి మీడియా సంస్థ అధినేతకు నివాళులర్పిస్తున్నారు. రామోజీ రావు మరణ వార్త సినీ ఇండస్ట్రీని తీవ్రంగా కలచివేసింది. ఈ నేపథ్యంలో రామోజీ మృతి పట్ల సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణానికి సంతాప సూచికంగా ఆదివారం చిత్ర పరిశ్రమకు బంద్ ప్రకటించారు. ఈ మేరకు చలనచిత్ర నిర్మాతల మండలి ప్రకటన విడుదల చేసింది. ఆదివారం అన్ని షూటింగ్‌లూ నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఇదిలావుంటే ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని రామోజీ ఫిల్మ్‌సిటీకి తరలించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. టాలీవుడ్ దర్శకధీరుడు ఎస్ఎస్ రామజౌళి, ఆయన భార్య రమా రాజమౌళి, కీరవాణి, రాజేంద్ర ప్రసాద్, ఏపీ మాజీ మంత్రి పరిటాల సునీత, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు, బ్యాడ్మింటన్ కోచ్ పు÷–లలెల గోపీచంద్ తదితరులు రామోజీ పార్థివదేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు.

## మీడియా రంగంలో ఆయనది ప్రత్యేక శకం

అమరావతి,నేటిధాత్రి:
ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు అస్తమయంపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందని అన్నారు. అక్షర యోధుడుగా పేరున్న రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఢిల్లీలో ఉన్న చంద్రబాబు నేరుగా ఫిల్మ్‌సిటీకి చేరుకుని భార్యతో కలసి రామోజీ భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న ఆయన తిరిగి కోలుకుంటారని తామంతా భావించామని.. కానీ ఇలాంటి వార్త వినాల్సి వస్తుందని అనుకోలేదని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన రామోజీరావు తెలుగు ప్రజల ఆస్తి అని.. ఆయన మరణం రాష్ట్రానికే కాదు, దేశానికి కూడా తీరని లోటని చంద్రబాబు అన్నారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం అని పేర్కొన్నారు. ఈనాడు గ్రూపు సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీరావుది ప్రత్యేకమైన శకం అని చంద్రబాబు కొనియాడారు. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి...ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. దశాబ్దాల పాటు తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారని అన్నారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరమని, ఆయన ఇక లేరు అనే విషయాన్ని తాము జీర్ణించుకోలేక పోతున్నామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రామోజీరావుతో తన 4 దశాబ్దాల అనుబంధాన్ని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మంచిని మంచి, చెడును చెడు అని చెప్పే ఆయన తీరు.. తనను ఆయనకు ఎంతో దగ్గర చేసిందని అన్నారు. సమస్యలపై పోరాటంలో ఆయన తనకు ఒక స్ఫూర్తి అని కొనియాడారు. ప్రజలకు మంచి పాలసీలు అందించే విషయంలో తాను రామోజీ సూచనలు, సలహాలు తీసుకునేవాడినని గుర్తు చేసుకున్నారు. రామోజీ అస్తమయంపై ఆయన కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రబాబు ప్రార్థించారు.



### బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు

బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు లేరనే వార్త ఆవేదన కలిగించిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారన్నారు. అక్షరయోధుడు రామోజీ రావు తుది శ్వాస విడిచారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానన్నారు. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరారని తెలిశాక.. కోలుకొంటారని భావించానని పవన్ తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు. రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రికా రంగంలో పెను సంచలనంగా మారిందని పవన్ తెలిపారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారన్నారు. ప్రజా పక్షం వహిస్తూ వాస్తవాలను వెల్లడిస్తూ, జన చైతన్యాన్ని కలిగించారని పవన్ తెలిపారు. వర్తమాన రాజకీయాలపై, పాలన తీరుతెన్నులపై నిష్కర్షగా వార్తలను అందించడమే కాదని.. ఆ వార్తలను ఉషోదయానికి ముందే పాఠకుడికి చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం రామోజీరావు దక్షతను తెలియచేసిందన్నారు. ప్రజా ఉద్యమాలకు రామోజీ వెన్నుదన్నుగా నిలిచారని పవన్ అన్నారు.పత్రికాధిపతిగానే కాకుండా సినీ నిర్మాతగా, స్టూడియో నిర్వాహకులుగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా విజయాలు సాధించారన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ నిర్మాణంతో భారతీయ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను వేదికగా చేశారన్నారు. మీడియా మొఘల్‌గా రామోజీరావు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు వెళ్ళడం ద్వారా ప్రజల్లో విశ్వసనీయత సాధించారన్నారు. అక్షర యోధుడు రామోజీ రావు అస్తమయం తెలుగు ప్రజలందరినీ కలచి వేస్తోం దన్నారు .ఆయన స్ఫూర్తిని నవతరం పాత్రికేయులు అందిపుచ్చుకోవాలన్నారు. రామోజీరావు కుటుంబానికి తన తరఫున, జనసేన పక్షాన ప్రగాఢ సానుభూతిని పవన్ తెలిపారు.

## బీఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లేనా ?


హైదరాబాద్,నేటిధాత్రి:
పార్లమెంట్ ఫలితాల తరవాత తెలంగాణలో బిఆర్ఎస్ పూర్తిగా చతికిల పడినట్లే. ఊతకర్ర పట్టుకుని లేద్దామన్నా లేవలేని పరిస్థితి. కనీసం ఒక్కసీటు కూడా దక్కించుకోలేక పోయారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడో ఒకచోట గెలిచినా పెద్దగా ఉపయోగం ఉండకపోవచ్చు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తికి ఇవి అద్దం పట్టాయి. దీనికితోడు ఇక ముమ్ముందు అక్రమాలకు సంబంధించిన కేసులు కూడా వెన్నాడనున్నాయి. పార్టీలో ఉన్న కేడర్ కూడా ఇప్పటికిప్పుడు నమ్మి వెన్నంటి నడిచేంతగా పరిస్థితలు ఉండవు. ఫోన్ ట్యాపింగ్, భూ ఆక్రమణలు, ధరణి దగుల్బాజీ వంటి అక్రమాలన్నీ ఇక తన్నుకు వస్తాయి. కాళేశ్వరం అవినీతి కళ్లకు కనిపిస్తోంది. దర్యాప్తు సంస్థలు ఇప్పటికే అవకతవకలు జరిగాయని ఘోషిస్తున్నాయి. ఈ సమసయంలో కాంగ్రెస్ను తిడుతుంటే కలసివచ్చేదేమీ లేదు. అలాగే ఆరోపణలకు సమాధానం ఇవ్వకుండా కదలలేని పరిస్థితి వస్తుంది. కేసుల నుంచి తప్పించుకునే వీలుండదు. తూఛ్ అని కొట్టి పారేయడానికి లేదు. కక్షసాధింపు చర్యలు అనడానికి కూడా లేదు. ఎందుకంటే అన్నీ కళ్లముందే కనిపిస్తున్నాయి. అధికారులను నమ్ముకుని, స్వార్థాన్ని జోడించి చేసే పాలన ఇలాగే ఉంటుంది. ఇకపోతే కెసిఆర్ హయాంలో కూడా సిఎంఒలో కార్యదర్శిగా పని చేసిన రాజశేఖర్ రెడ్డి వ్యవహార శైలిపై కూడా ప్రస్తుతం రాజకీయ అధికార వర్గాల్లో దుమారం రేగుతున్నది.రాజశేఖర్ రెడ్డి కూడా కెసిఆర్‌ను ప్రజా ప్రతినిధులకు దూరం చేశారని, ఏనాడు వారు ప్రజా సమస్యలతో ప్రగతి భవన్‌కు వస్తే వారిని కెసిఆర్‌తో కలిసే అవకాశం కల్పించే వారు కాదని మాజీ ఎంఎల్‌ఏలు అంటున్నారు. తమ అధినేతను కలిసే అవకాశం నిరాకరించడమే కాకుండా అపాయింట్‌మెంట్ పేరిట గంటల తరబడి నిరీక్షణకు గురి చేసేవాడని వారు చెబుతున్నారు. అధినేత భేటీకి ఈ అధికారే అడ్డుగా మారడంతో తమ సమస్యలే కాకుండా ప్రజా క్షేత్రంలోని నిజ సమస్యలు కూడా సిఎం దృష్టికి చేరేవి కాదని ఫలితంగా ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినా అధికారం కోల్పోవలసి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి సిఎం కెసిఆర్‌కు నీడలా ఉండేవారు. ఆయన కేంద్రంలో మంత్రిగా పని చేసినప్పుడు కూడా రాజశేఖర్ రెడ్డి కెసిఆర్ పేషీలో నిర్ణయాత్మక పాత్ర వహించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్‌కు చివరి దాకా వెన్నంటి ఉన్నారు. కాని ఇప్పుడు ఆయన వ్యవహార శైలిపై పలు రకాలుగా ఆరోపణలు వస్తున్నాయి. ఈ మూడు ప్రభుత్వాల పతనానికి సిఎంఒ అధికారుల వివాదాస్పద పాత్రనే పూర్తిగా కారణం కాకున్నా అనేక కారణాల్లో ఇదే బలమైన కారణమని వారు ఎన్నో సంఘటనలు ఉదహరిస్తూ చెబుతున్నారు. ఈ అనుభవాల ఫలితమో మరేమిటో గాని నాలుగో సారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడు ఎంపిల సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పరిపాలనకు కేంద్రమైన సిఎంఒలో బ్యూరోక్రాట్ల పాలన ఉండదని తానే అన్నీ ఇకపై చూస్తానని, వింటానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మారిన చంద్రబాబును చూస్తారని అంటున్నారు. నిజానికి ముఖ్యమంత్రులుగా ఉన్నవారు ప్రజల మనసెరిగి పాలన సాగించాలి. అధికారుల పాత్రం తవరకు అన్నది నిర్దేశించుకోవాలి. లేకుంటే ప్రజల్లో అభాసు పాలు కావడమే గాకుండా ఓటమి చెందుతారని గుర్తించాలి.






# దగ్ధమైన ప్రైవేట్ బస్సు

**అమరావతి, నేటిధాత్రి:**
ఏపీలో పెను ప్రమాదం తప్పింది. ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటనలో 33 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేట్ బస్సు ప్రకాశం జిల్లా ఉలవపాడు మండలం చాగోలు వద్ద ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. బస్సు డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులను అత్యవసర ద్వారం గుండా బయటకు పంపించారు. దీంతో బస్సులో ఉన్న 33 మంది ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేసారు. ఈ ప్రమాదంతో బస్సు పూర్తిగా కాలిపోయింది.



# మోదీకి కంగ్రాట్స్ చెప్పిన మస్క్

**న్యూయార్క్: నేటిధాత్రి:**
లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రధాని మోదీకి అమెరికా టెక్ బిలియనీర్ ఎలన్ మస్క్ కంగ్రాట్స్ తెలిపారు. ఇండియాలో తమ కంపెనీలు పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికల్లో విజయం సాధించిన మోదీకి కంగ్రాట్స్ చెబుతున్నట్లు మస్క్ తన ఎక్స్ అకౌంట్ లో పోస్టు చేశారు. మోదీ మూడవ సారి ప్రధానిగా జూన్ 9వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. టెస్లా కంపెనీ సీఈవో మస్క్ ఇటీవల ఇండియా టూర్‌ను రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. కొన్ని అనివార్య పరిస్థితుల వల్ల మస్క్ ఆ ట్రిప్ రద్దు చేసుకున్నారు. అయితే రెండు నెలల బ్రేక్ తర్వాత ఇప్పుడు మోదీకి విషెస్ చెబుతూ మస్క్ పోస్టు పెట్టారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో ప్రధాని మోదీని కలవాల్సిన మస్క్.. ఆ పర్యటనను రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది మళ్లీ ఇండియాకు రానున్నట్లు అప్పుడు చెప్పారు. గత ఏడాది జూన్‌లో మోదీ అమెరికా వెళ్లిన సమయంలో అక్కడ మస్క్‌ను కలిశారు. 2024లో ఇండియాకు రానున్నట్లు ఆయన చెప్పారు. భారతీయ మార్కెట్లోకి టెస్లా ఎంటర్ అవుతుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అయితే మస్క్ రానున్న నేపథ్యంలో టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ గురించి ప్రకటన చేసే అవకాశా లు ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ వ్యాపారాన్ని కూడా విస్తరించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.

# ఇద్దరు సిస్టర్స్‌ను కత్తితో పొడిచిన సోదరుడు

♦ఒక సోదరి పెళ్లి చెడగొట్టేందుకు యత్నం




**పాట్నా, నేటిధాత్రి:**
ఒక యువకుడు తన ఇద్దరు సిస్టర్స్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన అక్కాచెల్లెళ్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కత్తితో దాడికి కొన్ని రోజుల ముందు ఒక సోదరి పెళ్లి సంబంధాన్ని చెడగొట్టేందుకు ఆ యువకుడు ప్రయత్నించినట్లు వెల్లడించారు. బీహార్ రాజధాని పాట్నాలో ఈ సంఘటన జరిగింది. రామ్‌జీ చక్ ప్రాంతంలోని బ్రహ్మస్థాన్ వీధిలో నివసిస్తున్న అక్కాచెల్లెళ్లు శుక్రవారం ఒక చోటకు వెళ్లేందుకు ఇంటి నుంచి బయటకు వచ్చారు. సోదరుడు గోవింద్ కుమార్ కత్తితో వారిద్దరిపై దాడి చేశాడు. ఇద్దరు సిస్టర్స్‌ను పలుమార్లు కత్తితో పొడిచాడు. ఈ దాడిలో చిన్నక్క తీవ్రంగా గాయపడింది. అనంతరం అతడు అక్కడి నుంచి పారిపోయాడు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సోదరుడి దాడిలో గాయపడిన ఇద్దరు మహిళలను పాట్నా మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్ర కత్తి పోటు గాయాల వల్ల వారిద్దరి పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరు అక్కలపై కత్తితో దాడి చేసిన నిందితుడు గోవింద్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు చిన్నక్కకు పెళ్లి సంబంధం కుదరడంతో దానిని చెడగొట్టేందుకు సోదరుడు గోవింద్ ప్రయత్నించినట్లు బంధువులు తెలిపారు. కాబోయే వరుడికి అసభ్య సందేశాలు పంపాడని చెప్పారు. దీని గురించి కుటుంబ సభ్యులకు ఫిర్యాదు చేసిన తమను కూడా గోవింద్ తిట్టాడని బంధువులు ఆరోపించారు.

# మణిపూర్‌లో పోలీస్ అవుట్‌పోస్టులపై మూకలు దాడి

**ఇంఫాల్, నేటిధాత్రి:**
మణిపూర్‌లో తిరుగుబాటుదారులు రెచ్చిపోయారు. పోలీస్ అవుట్‌పోస్టులపై దాడి చేశారు. పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. జిరిబామ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బరాక్ నది ద్వారా సుమారు నాలుగు పడవల్లో తిరుగుబాటుదారులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. తొలుత ఛోటోబెక్రా అవుట్‌పోస్ట్‌పై దాడి చేసి నిప్పుపెట్టారని చెప్పారు. ఆ తర్వాత లాంటై ఖునౌ, మోధుపూర్‌లోని పోలీస్ అవుట్‌పోస్టులపై కూడా దాడి చేశారని వెల్లడించారు. కాగా, నది వెంబడి ఉన్న అనేక గ్రామాలపై కూడా తిరుగుబాటుదారులు దాడి చేశారని పోలీసులు తెలిపారు. పలు ఇళ్లకు



నిప్పుపెట్టి సంబరాలు చేసుకున్నారని చెప్పారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే మణిపూర్ పోలీస్ కమాండోలు జిరిబామ్‌కు చేరుకున్నారు. పోలీస్ పోస్టులపై దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టిన మూకల కోసం గాలిస్తున్నారు. మరోవైపు 59 ఏళ్ల వ్యక్తిని కుకీ తిరుగుబాటుదారులు హత్య చేశారు. దీంతో మళ్లీ జాతి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలో జిరిబామ్ నగర శివార్లలో నివసిస్తున్న 250 మంది మైతీ వర్గం ప్రజలను అస్సాం రైఫిల్స్ సిబ్బంది శుక్రవారం ఖాళీ చేయించారు.

# తగ్గిన వందే భారత్ రైళ్ల వేగం

**డేస్క్, నేటిధాత్రి:**
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన వందే భారత్ రైళ్లకు విశేష స్పందన లభిస్తోంది. అందుకే దేశవ్యాప్తంగా వందేభారత్ రైళ్ల సంఖ్యను గణనీయంగా పెంచుతున్నారు. తక్కువ సమయంలోనే సుదూర ప్రయాణాలకు వెళ్లడానికి వెసులుబాటు ఉండటంతో జనాలు కూడా వీటిని ఆదరిస్తున్నారు. అయితే వందే భారత్ రైళ్ల సంఖ్య ఎంతగా పెరుగుతుందో.. వాటి వేగం అంతలా తగ్గిపోతుందంట! గడిచిన మూడేండ్లలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే వేగం గంటకు 84.48 కిలోమీటర్ల నుంచి 76.25 కిలోమీటర్లకు పడిపోయింది. ఈ విషయాన్ని సమాచార హక్కు చట్టం కింద ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా రైల్వే శాఖ వెల్లడించింది. వందేభారత్ రైళ్లను 2019 ఫిబ్రవరి 15వ తేదీన తొలిసారిగా ప్రారంభించారు. గంటలకు 160 కిలోమీటర్ల వేగతంతో ప్రయాణించేలా వీటిని అత్యాధునిక టెక్నాలజీతో పునరుద్ధరించారు. కానీ వందేభారత్ రైళ్ల సగటు వేగం 2020-21లో 84.48 కిలోమీటర్లు ఉండగా.. 2022-2 నాటికి ఆ వేగం 81.38 కిలోమీటర్లకు, 2023-24 నాటికి 76.26 కిలోమీటర్లకు పడిపోయిందని రైల్వే శాఖ వెల్లడించింది. కేవలం వందే భారత్ రైళ్లు మాత్రమే కాదని, వివిధ మార్గాల్లో ట్రాక్ పునరుద్ధరణ, స్టేషన్ల నవీకరణ కారణంగా సాధారణ రైళ్ల వేగం కూడా తగ్గిందని పేర్కొంది. మధ్యప్రదేశ్‌కు చెందిన చంద్రశేఖర్ గౌర్ చేసిన ఆర్టీఐ దరఖాస్తుకు రైల్వే అధికారులు ఈ మేరకు సమాధానమిచ్చారు.

# వారంలో 1,400 మందికిపైగా ఉద్వాసన

♦మైక్రోసాఫ్ట్, గూగుల్‌లో ఉద్యోగాల కోతలు




**న్యూఢిల్లీ0, నేటిధాత్రి:**
ఐటీ, ఇతర రంగాల్లో ఉద్యోగుల తొలగింపులు కొనసాగుతూనే ఉంది. జూన్ తొలి వారంలో 1400 మందికిపైగా ఉద్యోగాలు కోల్పోయారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, ఓర్కమ్, ఒడా తదితర సంస్థలు ఉద్యోగులకు పింక్ స్లిప్‌లను అందించాయి. హెూల్‌లెన్స్ 2, అజుర్ మూన్ షాట్స్ విభాగాల్లో వెయ్యి మందికిపైగా ఉద్యోగులపై మైక్రోసాఫ్ట్ వేటు వేసింది. సంస్థ పునర్ నిర్మాణం, వ్యయ నియంత్రణలో భాగంగా వీరిని తొలగిస్తున్నట్టు ప్రకటించింది.

# మీరు గ్యాస్ స్టవ్ పక్కనే వంటనూనె పెడుతున్నారా

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:** వంట చేసేటపుడు అందుబాటులో ఉంటుందని చాలామంది వంటనూనెను గ్యాస్ స్టవ్‌కు పక్కనే ఉంచుకుంటారు. ఇలా చేయడం ఆరోగ్యానికి చేటు అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్యాన్సర్ సహా రకరకాల ఆరోగ్య సమస్య లు తలెత్తుతాయని చెబుతున్నారు. గ్యాస్ స్టవ్ పక్కనే నూనె బాటిల్స్ ఉంచడం వల్ల ఆక్సిడైజేషన్ ప్రక్రియ వేగవంతమవుతుందని పేర్కొంటు న్నారు. వంట నూనెల్లో అధిక కొవ్వు పదార్థాలు ఉంటాయి. నూనె సీసాను లేదా ప్యాకెట్‌ను తెరచిన వెంటనే ఈ కొవ్వు పదార్థాలు క్షీణించడం మొదలవుతుంది. ఫలితంగా ఆ నూనె రుచి మారుతుంది. దుర్వాసన వస్తుంది. ఇటువంటి నూనెను వాడటం వల్ల వేగంగా ముసలితనం వస్తుంది.



కొలెస్టరాల్ లెవెల్ పెరుగుతుంది. ఊబకాయం, బరువు పెరగడం, జీర్ణ సంబంధిత సమస్యలు వంటివి బాధిస్తాయి.

**నూనెలను ఎలా నిల్వ చేయాలి?**

నూనెలను తీసుకొచ్చిన సీసాలు, కవర్లలోనే ఉంచడం, గాలి, వెలుతురు చొరబడకుండా గట్టిగా మూత పెట్టడం శ్రేయస్కరం. వెజిటబుల్ ఆయిల్స్‌ను చల్లని, వెలుతురు తగలని చోట్ల నిల్వ ఉంచాలి. మూత తెరిచిన తర్వాత 3 నుంచి 6 నెలల్లోగా ఉపయోగించాలి. వాల్‌నట్, హేజెల్‌నట్, ఆల్మండ్ నూనెలను ఫ్రిజ్‌లో పెట్టాలి.




# పాక్ సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ ప్రస్తావన

ఇస్లామాబాద్: భారత దేశంలో ఎన్నికల ప్రచారం కోసం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కే జ్రీవాల్‌కు బెయిలు ఇచ్చారని పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ ఆ దేశ సు ప్రీంకోర్టుకు చెప్పారు. ఫిబ్రవరి 8న జరిగిన పాక్ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా నిరో ధించేందుకు ఐదు రోజుల్లోనే తనను దోషిగా తీర్పు చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 ఏప్రిల్‌లో తాను పదవిని కోల్పోయానని, అప్పటి నుంచి తనను విపరీతంగా వేధిస్తు న్నారన్నారు. తనను అప్రకటిత మార్షల్ లా క్రింద అణగదొక్కుతున్నారని వాపోయారు. ప్రస్తుతం జైలులో ఉన్న ఇమ్రాన్‌ను నేషనల్ అకౌంటబిలిటీ ఆర్డినెన్స్‌కు సవరణలకు సంబంధించిన కేసులో విచారణ కోసం పాక్ సుప్రీంకోర్టులో గురువారం హాజరుపరిచారు.

# లైంగిక ఆరోపణలపై 91 ఏళ్ల కెనడా బిలియనీర్ అరెస్టు

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
కెనడాకు చెందిన బిలియనీర్ ఫ్రాంక్ స్ట్రోనాచ్ ను అరెస్టు చేశారు. అత్యాచారం, లైంగిక దాడి ఆరోపణలపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. టొరంటో శివారు ప్రాంతమైన అరోరాలో 91 ఏళ్ల వ్యాపారవేత్తను అరెస్టు చేశారు. 1980 నుంచి 2023 వరకు బిలియనీర్ ఫ్రాంక్ లైంగిక దాడులకు పాల్పడినట్లు పీల్ రీజినల్ పోలీసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయిదు నేరాభియోగాలపై ఫ్రాంక్ స్ట్రోనాచ్‌ను అరెస్టు చేశారు. రేప్, దాడి, లైంగిక వేధింపులు లాంటి కేసుల్ని నమోదు చేశారు. ఎవరి వద్ద అయినా సమాచారం ఉంటే తమకు ఇవ్వాలని పోలీసులు అప్పీల్ చేశారు. కెనడా మ్యాగ్నా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు స్ట్రోనాచ్. ఆ కంపెనీ ఆటోమొబైల్ పార్ట్స్‌ను ఉత్పత్తి చేస్తుంది. అయితే ప్రస్తుతం బిలియనీర్ ఫ్రాంక్‌ను రిలీజ్ చేశారు. అతను అంటారియో కోర్టులో హాజరుకానున్నారు. స్ట్రోనాచ్‌పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం అని అతని తరపు లాయర్ బ్రియాన్ గ్రీన్‌స్పాన్ తెలిపారు.







# మ్యాసీవ్ మట్కా

యువహీరో వరుణ్‌తేజ్ నటిస్తున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మట్కా'. 'పలాస' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న కరుణకుమార్ ఈ చిత్రానికి దర్శకుడు. రజనీ తాళ్లూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మాతలు. హై బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ నెల 19 నుంచి మొదలుకానుంది. ఇందుకోసం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో మ్యాసీవ్ సెట్‌ను మేకర్స్ నిర్మించారు. నటుడిగా వరుణ్ కెరీర్‌లో ఈ సినిమా ఓ చాలెంజింగ్ మూవీ ఇదని, ఇందులో ఆయన నాలుగు డిఫరెంట్ గెటప్పుల్లో కనిపించనున్నారని మేకర్స్ తెలిపారు. దేశాన్ని కదిలించిన ఓ యథార్థ సంఘటన ఆధారంగా డిఫరెంట్ టైమ్స్‌లో సెట్ చేయబడిన కథ ఇదని, త్వరలో మరిన్ని వివరాలతో మీ ముందుకొస్తామని మేకర్స్ తెలిపారు. నోరా ఫతేహీ, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాలో నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్, కన్నడ కిశోర్, రవీంద్రవిజయ్, పి.రవిశంకర్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: ఏ.కిశోర్‌కుమార్, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, నిర్మాణం: వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎన్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్.





# తండేల్ ప్రేమ ముచ్చట్లు

బతుకుతెరువుకోసం సముద్రం పైకెళ్లి శత్రుదేశానికి చిక్కిన ఓ భర్త పోరాటం. పెనిమిటిని దక్కించుకోటానికి నిండుచూలాలైన భార్య సొంత దేశంలో పడే ఆరాటం.. వెరసి 'తండేల్'. ఆర్థ్రతతో నిండిన ఈ పరిపూర్ణప్రేమకథకు నాగచైతన్య, సాయిపల్లవి నాయకా, నాయికలు. చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ చిత్రంపై ప్రారంభం నుంచి అంచనాలు అంబర స్థాయిలోనే ఉన్నాయి. ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే చాలా వరకూ పూర్తయింది. తాజా షెడ్యూల్ హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఈ నెల 10 నుంచి మొదలుకానుందని సమాచారం. ఈ షెడ్యూల్‌లో నాగచైతన్య, సాయిపల్లవిలపై ప్రేమ సన్నివేశాలను చిత్రీకరించనున్నారట దర్శకుడు చందు మొండేటి. నాగచైతన్య ఇందులో మత్స్యకారుడిగా నటిస్తున్న విషయం తెలిసిందే. అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న యథార్థగాథ ఇదని దర్శక, నిర్మాతలు చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: షామ్‌దత్, సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, సమర్పణ: అల్లు అరవింద్.



# భక్తి పర్వానికి శ్రీకారం

మంచు విష్ణు టైటిల్ పాత్రలో భక్తిరస ప్రధానంగా రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, శరత్‌కుమార్, అక్షయ్‌కుమార్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగం కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ చిత్ర టీజర్‌ను ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీజర్‌ను ఈ నెల 14న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇందులో హీరో మంచు విష్ణు గుర్రం మీద స్వారీ చేస్తూ కనిపిస్తున్నాడు. శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# బరువు పెరిగే పనిలో బిజీబిజీ

వయసు 50కి చేరువ అవుతున్నా యంగ్‌స్టర్‌లాగే అనిపిస్తుంటారు మహేశ్‌బాబు. పాత్రకు తగ్గట్టుగా మేకోవర్ అవ్వడంలో మహేశ్ సిద్ధహస్తుడు. సినిమా సినిమాకూ ఆయనలో కచ్చితమైన డిఫరెన్స్ కనిపిస్తుంటుంది. తాజాగా ఆయన ఎస్.ఎస్.రాజమౌళి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో మహేశ్ పాత్ర ఆంజనేయుడ్ని స్ఫూర్తిగా తీసుకొని డిజైన్ చేశారట. అందుకే దృఢకాయుడిగా మారే పనిలో బిజీగా ఉన్నారట మహేశ్‌బాబు. ఎప్పుడూ తన బరువును అస్సలు పెరగనివ్వని మహేశ్.. ఈ సినిమాకోసం తొలిసారి బరువు పెరిగే పనిలో పడ్డారట. పాత్రకోసం బరువు పెరగాలి. ముఖ్యంగా దృఢంగా మారాలి అని రాజమౌళి సూచించడంతో దానికోసం శ్రమిస్తున్నారట మహేశ్. బరువు పెంచే ఆహారాన్ని తీసుకుంటూ, ఊబకాయం రాకుండా, బలిష్టమైన కండరాలతో, కట్స్‌తో.. ఎయిట్‌ప్యాక్ వచ్చేలా శ్రమిస్తున్నారట మహేశ్. ఇందుకోసం హాలీవుడ్‌కి చెందిన ఓ ప్రత్యేక ట్రైనర్‌ని కూడా ఏర్పాటు చేసుకున్నారట. రెండు భాగాలుగా అత్యంతభారీ వ్యయంతో రూపొందుతోన్న ఈ సినిమాకు నిర్మాత కె.ఎల్.నారాయణ కాగా, ఆయనతోపాటు ఓ హాలీవుడ్ సంస్థ కూడా నిర్మాణంలో భాగం కానున్నదని సమాచారం. ఇప్పటికే కథ ఓ కొలిక్కి వచ్చిందట. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ నుంచి మొదలుకానుందని తెలుస్తున్నది.

మంచు విష్ణు టైటిల్ పాత్రలో భక్తిరస ప్రధానంగా రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప'. ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకుడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, శరత్‌కుమార్, అక్షయ్‌కుమార్, మోహన్‌బాబు, ప్రభాస్ వంటి అగ్ర తారలు భాగం కావడంతో పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. ఈ చిత్ర టీజర్‌ను ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చిత్ర టీజర్‌ను ఈ నెల 14న విడుదల


భక్తి పర్వానికి శ్రీకారం

చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇందులో హీరో మంచు విష్ణు గుర్రం మీద స్వారీ చేస్తూ కనిపిస్తున్నాడు. శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్‌మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకురానుంది.



# అశ్వత్థామ ఆగమనం

దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898ఏడీ'. మోస్ట్ ఎవైటెడ్ అప్‌కమింగ్ ఫిక్షన్ ఎపిక్‌గా రూపొందుతోన్న ఈ చిత్రంపై అంచనాలు ఆకాశంలో ఉన్నాయి. ప్రభాస్ హీరోగా, అమితాబ్, కమల్‌హాసన్, దీపిక పదుకొనే, దిషా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నాగ్ అశ్విన్ దర్శకుడు. ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వినీదత్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమా ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అందుకే కొన్ని నెలల క్రితమే ఈ సినిమా ప్రమోషన్స్‌ని మేకర్స్ షురూ చేశారు. అందులో భాగంగా ఈ శుక్రవారం.. యుద్ధభూమి మధ్య నిలబడి, అస్త్రాన్ని చేబూని, నుదిటిపై దివ్య రత్నంతో, యుద్ధానికి సిద్ధంగా ఉన్న ద్రోణసుతుడైన అశ్వత్థామగా అమితాబ్ న్యూలుక్‌ని రివీల్ చేశారు. ఆయన వెనుక ఓ పెద్ద వెహికల్‌తోపాటు కొంతమంది వ్యక్తులు అచేతనులై పడివుండటం గమనించవచ్చు. ఇందులోని అమితాబ్ నటించిన అశ్వత్థామ పాత్రను మధ్యప్రదేశ్‌లోని నెమావార్, నర్మదా ఘాట్ వద్ద భారీ ప్రొజక్షన్ ద్వారా మేకర్స్ లాంచ్ చేయడం విశేషం. ఇక్కడే ఆయన గెటప్‌ను లాంచ్ చేయడానికి ఓ కారణం ఉందని, నర్మదా మైదానంలో ఇప్పటికీ అశ్వత్థామ నడుస్తాడని చాలామంది నమ్మకమని, అందుకే ఇక్కడ లాంచ్ చేయడం జరిగిందని మేకర్స్ తెలిపారు.





# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకుననా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కవుట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చుడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



- వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు
- బరువు నియంత్రణ
- బీపీ నియంత్రణ
- అదుపులో మధుమేహం
- కొలెస్ట్రాల్ బ్యాలెన్స్
- రక్త సరఫరా మెరుగుదల
- వాపు ప్రక్రియకు చెక్
- ఒత్తిడి మటుమాయం
- నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం ‘ఆహా’ అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.


అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను ‘పెపాన్’ అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన ‘హిస్టోరియా నేచురాలిస్’ అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన ‘తర్బూజ దొమ్మీ’ (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్- ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో ‘తర్బూజ’ పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.

క్రీడాధాత్రి
09-06-2024 ఆదివారం

# భారత్‌కు రెండు పతకాలు



మునిచ్: అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జర్మనీ వేదికగా ముగిసిన వరల్డ్‌కప్ రైఫిల్/పిస్టల్ టోర్నీలో భారత్ రెండు పతకాలు సాధించింది. శుక్రవారం జరిగిన మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ (3పీ)లో భారత షూటర్ సిఫ్ట్‌కౌర్ సమ్రా కాంస్యం సాధించింది.
ఇదే టోర్నీలో భాగంగా గురువారం పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో సరబ్‌జ్యోత్ సింగ్ పసిడి నెగ్గాడు.

# లక్ష్యసేన్ పోరాటం ముగిసె



జకార్తా: ఇండోనేషియా బ్యాడ్మింటన్ టోర్నీలో భారత సింగిల్స్ ఆటగాళ్ల పోరాటం ముగిసింది. పురుషుల క్వార్టర్స్‌లో బరిలో నిలిచిన లక్ష్యసేన్ సైతం కీలక క్వార్టర్స్‌లో నిరాశపరిచాడు. శుక్రవారం జరిగిన క్వార్టర్స్ పోరులో లక్ష్యసేన్ 22-24, 12-21తో అండర్స్ అంటోన్సెన్ (డెన్మార్క్) చేతిలో ఓడాడు. గంటసేపు జరిగిన మ్యాచ్‌లో లక్ష్యసేన్ పోరాడినా అతడికి ఓటమి తప్పలేదు.

# కార్ల్‌సన్ చాంపియన్

## భారత గ్రాండ్‌మాస్టర్‌కు మూడో ర్యాంక్



నార్వే చెస్ టోర్నమెంట్‌ను భారత గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద విజయంతో ముగించాడు. శనివారం జరిగిన 10వ, ఆఖరి రౌండ్‌లో జపాన్ ఆటగాడు హికరు నకమురాను చిత్తుగా ఓడించాడు. రెండో స్థానం కోసం జరిగిన పోరులో ప్రజ్ఞానందకు నకుముర గట్టి పోటీనిచ్చాడు. అయితే.. టై బ్రేక్‌లో భారత స్టార్ ప్రత్యర్థికి చెక్ పెట్టాడు. అయినప్పటికీ ప్రజ్ఞానంద మూడో ర్యాంక్‌తో సరిపెట్టుకోల్సి వచ్చింది. సొంతగడ్డపై జరిగిన ఈ టోర్నీలో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ విజేతగా నిలిచాడు. ఆద్యంతం ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో ఫాబియానో కరౌనలు పోటాపోటీగా తలపడ్డారు. చివరకు మ్యాచ్ డ్రాగా ముగియడంతో టై బ్రేకర్ ఆధారంగా విజేతను నిర్ణయించారు. దాంతో, కార్ల్‌సన్ ఆరోసారి నార్వే చెస్ ట్రోఫీ చాంపియన్‌గా రికార్డు సృష్టించాడు. ఇక మహిళల విభాగంలో జు వెంజున్ చాంపియన్‌గా అవతరించింది. ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ప్రజ్ఞానంద సోదరి ఆర్ వైశాలి నాలుగో స్థానానికే పరిమితమైంది.

# స్కాట్లాండ్ బోణీ

♦నమీబియాపై అలవోక విజయం

♦ఎరాస్మస్ ఇన్నింగ్స్ వృథా



ఎరాస్మస్ ఇన్నింగ్స్ వృథా

బార్బడోస్: ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్ వర్షం కారణంగా అర్ధాంతరంగా రద్దు అయినా రెండో మ్యాచ్‌లో స్కాట్లాండ్ బోణీ కొట్టింది. గ్రూప్-బీలో భాగంగా బార్బడోస్ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్ల తేడాతో ఆ జట్టును ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఆ జట్టు సారథి గెర్హర్డ్ ఎరాస్మస్ (31 బంతుల్లో 52, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ శతకంతో ఆకట్టుకోగా వికెట్ కీపర్ జేన్ గ్రీన్ (28) ఆదుకున్నాడు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ వీల్ (3/33), బ్రాడ్లీ క్యూరీ (2/16) నమీబియాను కట్టడిచేశారు. ఒమన్‌తో మ్యాచ్‌లో సమిష్టిగా రాణించిన నమీబియా.. స్కాట్లాండ్‌తో మాత్రం చేతులెత్తేసింది. స్వల్ప ఛేదనను స్కాట్లాండ్ 18.3 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. రిచీ బెర్రింగ్టన్ (35 బంతుల్లో 47 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడగా మైకెల్ లీస్క్ బ్యాట్ (17 బంతుల్లో 35, 4 సిక్సర్లు)తో పాటు బంతి (1/16) రాణించి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అందుకున్నాడు.

### సంక్షిప్త స్కోర్లు

నమీబియా: 20 ఓవర్లలో 155/9 (ఎరాస్మస్ 52, గ్రీన్ 28, వీల్ 3/33, కరీ 2/16).


స్కాట్లాండ్: 18.3 ఓవర్లలో 157/5 (బెర్రింగ్టన్ 47 నాటౌట్, లీస్క్ 35, ఎరాస్మస్ 2/29, బెర్నార్డ్ 1/20)

# 'పాక్‌తో టీమిండియా ఆడొద్దు' కర్నాటక స్పీకర్ డిమాండ్

టీ20 వరల్డ్ కప్‌లో ఆదివారం భారత్ పాకిస్థాన్ మ్యాచ్ జరుగనుంది. భారీ స్థాయిలో ప్రేక్షకులు తరలిరానున్న ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ కోసం ఇప్పటికే ఐసీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. న్యూయార్క్‌లోని నస్సౌ కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగే ఈ పోరుపై సర్వత్ర ఆసక్తి నెలకొంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న దాయాదుల మ్యాచ్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌లు వస్తున్నాయి. అది కూడా సాక్షాత్తు ఓ అసెంబ్లీ స్పీకర్ మ్యాచ్ నిలిపివేయాలని కోరడం గమనార్హం. చిరకాల ప్రత్యర్థితో టీమిండియా వరల్డ్ కప్‌లో ఆడడాన్ని కర్నాటక అసెంబ్లీ స్పీకర్ యూ టీ ఖాదర్ వ్యతిరేకించాడు. పాకిస్థాన్ టీమ్‌తో భారత జట్టు అసలు క్రికెట్టే ఆడొద్దని ఆయన అన్నారు. అంతేకాదు వరల్డ్ కప్‌లో రోహిత్ సేన పాక్‌ను ఓడించడంతో పాటు ట్రోఫీని అందుకోవాలని ఆకాంక్షించాడు.

### ఐసీసీ టోర్నీల్లోనే

సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్, పాక్ మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ ప్రభావంతో ఇరుజట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు ఆగిపోయాయి. అంతర్జాతీయ వేదికలపై మాత్రమే ప్రస్తుతం భారత్, పాకిస్థాన్‌లు తలపడుతున్నాయి. నిరుడు ఆసియా కప్(%ూంఙ జబజూ%), వన్డే వరల్డ్ కప్(%ాణ× ఔశీతీశ్రీ జబజూ%)లో దాయాదులు ఎదురుపడగా.. టీమిండియా జయభేరి మోగించింది. ఇప్పుడు మరోసారి ఇరుజట్లు ఐసీసీ ట్రోఫీలో అమీతుమీకి సిద్ధమయ్యాయి.







బెంగళూరు: ఎఫ్ఎమ్ఎస్‌సీఐ జాతీయ కార్టింగ్ చాంపియన్‌షిప్‌లో జమ్ముకశ్మీర్‌కు చెందిన యువ రేసర్ అతికా మిర్ విజేతగా నిలిచింది. 7 నుంచి 12 ఏండ్ల వయసు విభాగంలో టీమ్ ఎమ్‌స్పోర్ట్ రేసింగ్ తరఫున తొలిసారి పోటీకి దిగిన అతికా పోడియం ఫినిష్‌తో టైటిల్ దక్కించుకుంది.

# జాతీయ రేసింగ్ చాంప్ అతికా

చాంపియన్‌షిప్‌లో ఐదు రౌండ్లలో పోటీపడటం అతికాకు ఇది మొదటిసారి అని తండ్రి ఆసిఫ్ మిర్ పేర్కొన్నారు. ప్రస్తుతం అతికా దుబాయ్‌లో గిబ్బన్స్ దగ్గర శిక్షణ పొందుతున్నది.






మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# రాజకీయం

# పులకరించే నేల తెలంగాణ

- రాజకీయ స్నేహ బంధం తెలంగాణ!
- పలకరింపుల పులకరింతలే తెలంగాణ నిండా.
- తెలంగాణలో ప్రజల ఐక్యత..నేతల సఖ్యత.
- ప్రజాస్వామ్యం ఫరిడవిల్లే రాజకీయాలకు తెలంగాణ వేధిక.
- కక్ష్య సాధింపులకు చోటు లేని బాసట.
- తెలంగాణ ప్రజలు చాలా విజ్ఞులు.
- స్వార్ధపూరిత రాజకీయాలను సహించరు.
- తెలంగాణ రాజకీయాలు చాలా బెటర్!
- ఆధిపత్యపోరంటే మాటల వరకే..
- ఏపిలో లాగా దాడులు వుండవు.
- ఉమ్మడి రాష్ట్రంలో వున్నప్పుడూ అంతే.
- సహృద్భావ వాతావరణానికి పెట్టింది పేరు.
- గెలిచిన వారు పొంగిపోరు.
- ఓడిన వారు కుంగిపోరు.
- ప్రతిపక్షాలను ఎప్పుడూ చులకన చేయరు.
- ఎదురు పడినప్పుడు ఎంతో ఆప్యాయంగా పలకరించుకుంటారు.
- ఎన్నికల వరకే పార్టీలు.
- ఆ తర్వాత అందరూ స్నేహితులు.
- రాజకీయాలను కుటుంబాల వరకు వెళ్లనీయరు.
- వ్యక్తిగత జీవితాలలోకి తొంగి చూడరు.
- వ్యక్తిగత ప్రతిష్టలు దిగజార్చుకోరు.
- ఆదర్శ రాజకీయాలంటే తెలంగాణ.
- అద్భుతమైన నాయకులంటేనే తెలంగాణ.

హైదరాబాద్,నేటిధాత్రి:

రాజకీయాలు ఎటు పోతున్నాయి. సహృద్భావమైన రాజకీయ వాతావరణాన్ని ఎవరు చెడగొడుతున్నారు. ఆదిపత్య రాజకీయాలు ఎక్కడైనా సహజమే. కాని వేధింపుల రాజకీయాలు చేయడం ఏమిటి? దాడుల సంస్కృతి ఎందుకు? ఈ విపరీతమైన ధోరణి ఎందుకు? తెలుగు జాతి మనది. నిండుగ వెలుగు జాతి మనది. అంటూ పాటలు పాడడం వరకేనా? ఐకమత్యమే మహా బలం అన్నది రాజకీయాలకు వర్తించవా? అది ఏపార్టీ అయినా సరే ..విష సంస్కృతి మంచిది కాదు. రాజకీయాలు అన్నవి కేవలం ఎన్నికల వరకు మాత్రమే వుండాలి. గెలుపోటములు రాజకీయాల్లో సహజం. ప్రజలు ఎవరు కోరుకుంటే వారు గెలుస్తారు. గెలిచిన తర్వాత విచ్చలవిడి తనం మంచిది కాదు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల ఇంటి మీద దాడులు చేయమేమిటి? వారి ఆస్దులు ద్వంసం చేయడమేమిటి? నిన్ననే మారిన చంద్రబాబును చూస్తారంటూ ప్రకటించిన రోజే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు చేస్తున్న విశృంకలత్వానికి బాధ్యులు ఎవరు? ఇలాంటి దాడుల్లో జైలు పాలయ్యేది సామాన్య కార్యకర్తలే. కేసులు ఎదుర్కొనేది సామాన్య కార్యకర్తలే. ప్రాణాల మీదకు తెచ్చుకునేది సామాన్య కార్యకర్తలే. నాయకుల మధ్య సఖ్యత వుంటే కార్యకర్తలు కూడా సంయమనంతో వుంటారు. ఒకే ఊరిలో వుంటే ప్రజలు ఒకే తల్లి బిడ్డల్లా వుండాలి. అంతే కాని ఒకే ఊరు ప్రజలు పార్టీలుగా విడిపోయి శత్రువులగా మారితే సమాజం ఏమౌతుంది. మరో వైపు నిన్నటి దాకా జనసేన గెలుపుకోసం పనిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకుడిని, జనసేన కార్యకర్తలు దాడులు చేయడం ఏమిటి? ఎటుపోతున్నారు. ఇప్పటి వరకు తెలుగుదేశం, వైసిసిల మధ్యే వైరం వుండేది. ఇప్పుడు మూడోపార్టీ జనసేనకు కూడా బలమొచ్చింది. వారికి కూడా దాడుల సంస్కృతి వచ్చింది. జనసేన నాయకుడు పవన్ కల్యాన్ ఎన్నికల ప్రచారంలో పదే పదే వాడే పదాలను ఇప్పుడు కార్యకర్తలు అనుసరిస్తున్నారా? ఒక్కొక్కరి తాట తీస్తా అంటే ఇదేనా.



.ఇవెక్కడి దిక్కుమాలిన రాజకీయాలు...

ఈ విషయంలో తెలంగాణ చాలా బెటర్..చాల బెస్ట్..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంస్కృతి కనిపించేది. కాని అప్పుడు ఈ విష సంస్కృతి కొన్ని ప్రాంతాలకే పరిమితమై వుండేది. కొన్ని నియోజకవర్గాలలోనే ఆదిప్యత రాజకీయాలు వుండేవి. అవి కూడా కుటుంబాల మధ్యే కనిపించేవి. కాని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ మొత్తం పాకినట్లున్నాయి. ఇది ఎంత మాత్రం సరైంది కాదు. ప్రజాస్వామిక వాదులు వాటిని ఖండించాల్సిన అవసరం వుంది. ఆ నాటి నుంచి కొన్ని కుటుంబాల మధ్యనే ఈ పోరు వుండేది. అందులోనూ కూడా అనుచరులే సమిధలయ్యేవారు. నాయకులు కూడా ప్రాణాలు కోల్పోయిన వారున్నారు. విజయవాడలో వంగవీటి రంగా, దేవినేని నెహ్రూ ఇలా చెప్పుకునేవారు. రాయలసీమలో వైఎస్ కుటుంబం. అనంతపురంలో పరిటాల కుటుంబం. ఇలా కొన్ని కుటుంబాలకే పరిమితమైన రాజకీయ క్షక్ష్యలు ఇప్పుడు పార్టీలకు చేరిపోయాయి. ఏ పార్టీ అధికారంలో వుంటే ఆ పార్టీ నాయకుల మీద, కార్యకర్తల మీద దాడులు సర్వసాదారణమైపోయాయి. 2014 తర్వాత ఇవి మరీ ఎక్కువయ్యాయనే చెప్పాలి. వైసిపి. చెందిన నందిగం సురేష్ లాంటి వారి మీద జరిగిన దాడులు..తర్వాత ఆయన ఎంపి కావడం వంటివి చోటు చేసుకున్నాయి. అయితే 2019 తర్వాత జగన్ గెలిచిన తర్వాత ఈ దాడులు తారాస్ధాయికి చేరుకున్నాయి. రాజకీయాల్లో ప్రతీకారేచ్ఛ అన్నది సరైంది కాదు. జగన్ అదికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను టార్గెట్ చేశారు. చంద్రబాబు నాయుడు క్యాంపు కార్యాలయం కూల్చివేశారు. కరకట్ట ఆక్రమించారని కేసులు నమోదు చేశారు. చివరికి చంద్రబాబు మీద కేసులు నమోదు చేసి, ఆయనను జైలుకు పంపేదాకా కక్ష్యపూరిత రాజకీయాలు చేశారు. ఇప్పుడు తెలుగుదేశం వంతు వచ్చింది. ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించి రెండు రోజులు కూడా కాలేదు. అప్పుడే ఇలాంటి దుర్మార్గమైన వ్యవహారాలు కొనసాగించడాన్ని ఎవరూ స్వాగతించరు. ఇక 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అసెంబ్లీలో జగన్‌ను తూలనాడం వంటివి విపరీతంగాచేశారు.

## విజయవాడు ఎమ్మెల్యే బొండా ఉమ , ఒక దశలో కొడాలి నానిని అసెంబ్లీలోనే పాతి పెడతా..నా కొడకా..అంటూ వ్యాఖ్యానించడాలు అప్పట్లో పెద్ద సంచనంగా మారాయి.

మాజీ మంత్రి రోజాను కూడా విపరీతంగా వేధిస్తూ వచ్చారు. రాజకీయాల్లో మహిళ ప్రాతినిద్యం పెరగాలి. 50 శాతం కోటా వారికి వుండాలి. అని ఓ వైపు దేశం మొత్తం కొట్లాడుతుంటే ఏపిలో మహిళా నాయకులకు ఎంత విలువుందో తెలియందా? రెండు పార్టీలకు చెందిన నేతలు, ముఖ్యంగా మహిళా నేతలు కూడా ఎవరకీ తీసిపోమన్నట్లు మాట్లాడడం కూడా అసలే మంచిది కాదు. జగన్ హయాంలో కోడెల శివప్రసాద్ లాంటి నాయకుడిని వేధింపులకు గురి చేయడం ఆనాడు అందరూ జగన్‌ను నిందించారు. ఇప్పుడు మా వంతు వచ్చిందన్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు చేయడం అంటే పాలన గాలికి వదిలేసి, వేధింపుల కోసమే కాలం వృధా చేస్తారా?

## ఏది ఏమైనా తెలంగాణలో ఇలాంటి విష సంస్కృతి ఏనాడు లేదు.

ఎందుకంటే తెలంగాణ ఒక ఉద్యమాల మాల. ఇక్కడ సమసమాజం కోసం ఆరాటముంటుంది. పోరాటముంటుంది. ఉద్యమాలుంటాయి. వ్యవస్థల మీద పోరు వుంటుందే గాని, వ్యక్తుల మీద వుండదు. తెలంగాణలో నక్సలిజం ఉధృతంగా సాగిన సమయంలో కూడా అన్నలు చేసే అరాచాకాన్ని తెలంగాణ సమాజం ఏనాడు హర్షించలేదు. వ్యక్తుల నిర్మూలన సిద్దాంతాన్ని అందరూ ఖండించారు. ఒక దశలో నక్సల్స్ నాయకులను టార్గెట్ చేస్తే తెలంగాణ సమాజమే ప్రశ్నించింది. అలాంటి వ్యవస్థకు చరమగీతం పాడింది. అదీ తెలంగాణ సమాజం గొప్పదం. తెలంగాణలో అరవై ఏళ్ల పాటు కలిసి సాగినా ఆంధ్రరాజకీయాల్లో మార్పు రాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వున్న కక్ష్యపూరిత రాజకీయాల విషసంస్కృతి తెలంగాణ దరి చేరలేదు. అంటే తెలంగాణ నాయకుల గొప్పదనం. అంతెందుకు ఆంద్రాకు సరిహద్దులుగా వున్న ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్‌లో కూడా ఇలాంటి విషసంస్కృతి పాకలేదు. అందుకు తెలంగాణ నాయకులందరనీ హర్షించాల్సిందే. తెలంగాణలో ఇప్పటికీ వ్యక్తిగత దూషణలు కూడా వుండవు. మర్యాదపూర్వకంగానే సంబోదన వుంటుంది. రాజకీయంగా ఎన్ని విబేధాలున్నా, ఎదురుపడినప్పుడు ఎంతో ఆప్యాయత కనబర్చుతారు. అంతే కాని ఓడిన వారిని గెలిచిన వారు, గెలిచిన వారిని ఓడిన వారు టార్గెట్ చేయడం ఎప్పుడూ లేదు. తెలంగాణ అంటేనే గంగాజమున తహజీబ్ అంటారు. ఇక్కడ ఏ కులాల మధ్య ఆగాధం వుండదు. ఏ కులం ఆధిపత్యం వుండదు. ఏ మతానికి ప్రత్యేకత వుండదు. అన్ని కులాలు సమామనే.. అన్ని మతాలు సమానమే. పాతబస్తీలో ముస్లింలు, హిందువులు కలిసి సాగుతుంటారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసిఆర్ పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఏనాడు కాంగ్రెస్ నాయకులను వేధించింది లేదు. రాజకీయంగా కొన్ని విషయాల్లో వారిని విభేదించొచ్చు. కాని నాయకులపై కార్యకర్తలు దాడి చేడయం వంటివి ఏనాడు జరగలేదు. పదేళ్ల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన వచ్చింది. కాని కాంగ్రెస్ నాయకులు, ఎక్కడా బిఆర్‌ఎస్ నాయకుల మీద దాడులు చేసింది లేదు. ఆధిప్యత పోరు సాగించింది లేదు. రాజకీయంగా అనేక విమర్శలు చేసుకుంటారు. తెలంగాణ యాసలో ఎత్తిపొడుపులు పొడుచుకుంటారు. కాని కత్తుల సంస్కృతి లేదు. రాదు..రావొద్దు. తెలంగాణ సమాజం ఎంతో ఉన్నతమైంది. అంతటి ఉన్నతంగా ఆంధ్రప్రదేశ్ కూడా ఎదగాలి. అభివృద్దిలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడాలి. అంతే కాని నాయకుల మధ్య కుత్సిత మనస్తత్వాలు, పార్టీల మధ్య అగాధాలు వండకూడదు. తమిళనాడు కూడా ఆధిపత్య రాజకీయాలు వుంటాయి. కాని నాయకుల మీద దాడి చేసేంత వుండదు. రాజకీయ పార్టీలు రాష్ట్రాభివృద్ది కోసం పనిచేయాలి. కాని రాష్ట్రం దివాళా తీసేందుకు, ప్రజలను కష్టాలు పెట్టేందుకు రాజకీయాలు చేయొద్దు. సర్వేజనా సుఖినోభవంతు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999